www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 91 శనివారం, ఆగస్టు 15, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



## రాజ్యాంగాన్ని గౌరవించుకోవాలి

● వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగాలి

● జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

**న్యూఢిల్లీ,ఆగస్టు 14 :** భారత రాజ్యాంగాన్ని మనం గౌరవించాలని, వికసిత్ భారత్ లక్ష్యంగా అందరూ పని చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందేశమిచ్చారు. అభివృద్ధి ఫలాలు దేశంలోని ప్రతి ఒక్కరికీ అందాలని ఆమె ఆకాంక్షించారు. అంతేకాదు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను మనం గుర్తుంచుకోవాలని రాష్ట్రపతి తన సందే శంలో పేర్కొన్నారు. తెల్లారితే ఎనభయో స్వా తంత్య దినోత్సవ వేడుకలతో మిగతా2లో...

## పూలే విధానాలతో ముందుకెళ్తున్నాం

● 'ఫీజు' కోసం ఏటా రూ.2,400 కోట్లు ● దరఖాస్తు చేసుకున్న నెల రోజుల్లోనే విద్యార్థుల ఖాతాల్లో జమ ● పిల్లలను కుల వృత్తులకే పరిమితం చేసేందుకు యత్నించిన బీఆర్ఎస్ ● పూలే దంపతుల విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఆగస్టు 14 :** మహాత్మా జ్యోతిబా పూలే విధానాలతో తమ ప్రభుత్వం ముందుకెళుతోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం విద్యార్థులెవరూ ఇబ్బంది పడకుండా ప్రస్తుత విద్యా సంవత్సరంలో ముందుగానే రూ.2,400 కోట్లను కేటాయించామని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతీ విద్యార్థికి నెల రోజుల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమవుతాయని భరోసానిచ్చారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఖైరతాబాద్ హెచ్ఎండీఏ గ్రౌండ్స్ సమీపంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో

మిగతా2లో...



## బావమరిది మృతికి కెసిఆర్ సంతాపం

- భౌతికి కాయం వద్ద నివాళులు

**హైదరాబాద్,ఆగస్టు 14 :** అనారోగ్యంతో మరణించిన తన బావమరిది జోగినపల్లి శ్రీనివాస్ రావు పార్థీవ దేహానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులర్పించారు. ఎర్రవల్లి నుంచి నేరుగా సుచిత్రలోని

మిగతా2లో...

## డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

● ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో సమ్మిట్‌కు ప్లాన్
● క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపులు
● ఘనంగా నేటి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ● క్యూర్ పరిధిలో ఆటోలను ఇవిలుగా మార్చేందుకు పథకం ● స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి ఐటిఐలు, పాలిటెక్నిక్‌లు ● ఏడు రకాల సన్నాల సాగుకు ప్రోత్సాహం..ప్రచారం ● మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతలకు రూ. 2,100 కోట్ల అంచనా
● తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలకు ఆమోదం



2లో



## రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

- పార్టీ వేదికల్లో మాత్రమే చెప్పాలి
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,ఆగస్టు 14:** కాంగ్రెస్ పార్టీలో సీఎం సహా ఎవరికైనా ఒకటే గౌరవం ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి కూడా అదే గౌరవం మిగతా2లో...

## ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

- ట్యాంపరింగ్‌కు అవకాశం లేకుండా ఏర్పాటు
- నేడు సంగారెడ్డిలో సిఎం చేతుల మీదుగా విడుదల



**సంగారెడ్డి,ఆగస్టు 14:** ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత స్మార్ట్‌గా మారు తోంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రేషన్ కార్డులను పంపిణీ చేస్తామంటూ ఊరిస్తూ వచ్చారు. సంగారెడ్డిలో శనివారం పంద్రాగస్ట్ పురస్కరిం చుకుని సిఎం రేవంత్ రెడ్డి స్మార్ట్ కార్డును పంపిణీ చేయనున్నారు. అదేరోజు రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కార్డులు అందచేయనున్నారు. సంగారెడ్డిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. స్తాని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి దగ్గరుండి ఏర్పాట్లు పరిశీలించారు. 12 ఏళ్లకు పైగా జిరాక్స్ కాగితాలే లబ్ధిదారులకు రేషన్ కార్డులుగా ఉపయోగపడుతూ వచ్చాయి. జిరాక్స్ కాగితాలు చినిగిపోతూ ఇబ్బంది పడుతున్న లబ్ధిదారులు రేషన్‌కార్డులు ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం పంద్రా గస్టు రోజు నుంచి సరి కొత్త హంగులతో పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డులను అందించడానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ముద్రణ పూర్తి చేసు కున్న స్మార్ట్ రేషన్ కార్డులు సిద్ధంగా ఉంచారు. స్వాతంత్య దినోత్సవం రోజున సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారం భించిన వెంటనే లబ్ధిదా రులకు పంపిణీ చేసేందుకు పౌరసరఫ రాల శాఖ అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. గతంలో దారిద్య రేఖకు మిగతా2లో...

## రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట

- సావర్కర్‌పై వ్యాఖ్యల కేసు కొట్టివేత



2లో

## సిఎం కనుసన్నల్లో నిషేధిత జాబితా

బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ విమర్శ




2లో

## నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉంది

నల్సార్ ఘటనపై బిసిఐ జోక్యం సరికాదు

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్



2లో

పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# పూలే విధానాలతో ముందుకెళ్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందిన పిల్లలను ఆయా కులవృత్తులకే పరిమితం చేసేందుకు ప్రయత్నించిందని విమర్శించారు. అందుకు భిన్నంగా ఆయా వర్గాల పిల్లలు ఉన్నత చదువులు చదివేలా తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. అంటరానితనం, ఆకలికేకలు, మూఢ నమ్మకాలు, మహిళకు చదువు అనేది ఊహకందని కాలంలోనే పూలే చదువుకోవట మేగాక, తన సతీమణిని కూడా చదివించారని సీఎం గుర్తు చేశారు. చదువు విలువ తెలిసిన పూలే దంపతులు భవిష్యత్తును ముందుగానే ఊహించి, చిరస్మరణీయులయ్యారని కొనియాడారు. కుల నిర్మూలనకు సామాజిక చైతన్యం అవసరమని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. ఆ దిశగా తమ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర కులాల పిల్లలు వేర్వేరుగా కుండా ఒకే దగ్గర చదివేలా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు రూపకల్పన చేయబోతోందని తెలిపారు. చదువుతోపాటు సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. అలాంటి వారికి జర్మనీ, జపాన్, సౌత్ కొరియా వంటి దేశాల్లో అవకాశాలను ఇప్పించే బాధ్యత తమదని ప్రకటించారు. క్రీడల్లో రాణించే వారికి నగదు నజరానాలతో పాటు ఉద్యోగాలిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపిస్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణా యేనని చెప్పారు. 1931లో బ్రిటీష్ ప్రభుత్వం కులగణన చేసిన తర్వాత మళ్లీ కులగణన చేసిన ప్రభుత్వం కూడా తమదేనని వివరించారు. శాస్త్రీయ సర్వేతో బలహీనవర్గాల లెక్కలు తేల్చి కేంద్ర ప్రభుత్వానికి సవాల్ విసిరామని అన్నారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా, కోర్టుల ద్వారా ఆపాలని ప్రయత్నించినా, అసెంబ్లీలో ఆటంకాలు సృష్టించినా తాము వెనకడుగు వేయలేదన్నారు.గొప్పలు చెప్పుకునే మోడీ గుజరాత్ లో వర్గీకరణను అమలు చేయలేదని విమర్శించారు. దేశంలో జనగణనతో పాటు కుల సర్వే చేయడాన్ని తాము తప్పనిసరి చేశామన్నారు. ప్రతి ఏటా ఫిబ్రవరి 4న సామాజిక న్యాయ దినోత్సవంగా పాటిస్తున్నట్టు తెలిపారు. 'చదువు తలరాతను మారుస్తుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంది. దేశ ప్రతిష్టను ప్రపంచంలో పెంచుతుంది. పూలే చెప్పిందిదే. నాణ్యమైన విద్యనందించే బాధ్యత నాదే. తల్లిదండ్రు లకు భారం కానివ్వకుండా విద్యార్థులు చదివినంత మేరకు చదివించేందుకు తాము సిద్ధంగా ఉన్నాం...' అని సీఎం హామీ ఇచ్చారు. ఈ సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారులు విహెచ్, కేకే, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

**హైదరాబాద్,ఆగస్టు 14:** రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0' నిర్వహణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాబోయే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఈ ప్రతిష్టాత్మక సమ్మిట్‌ను గతేడాది కంటే మరింత ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈసారి ప్రత్యేకంగా 'ఇన్వెస్ట్ తెలంగాణ' అనే థీమ్‌తో ఈ సమ్మిట్‌ను ప్లాన్ చేస్తున్నారు. అంతేకాకుండా, తెలంగాణలో ఇప్పటివరకు స్టార్టప్‌లు సాధించిన విజయాలు, సాధించిన పురోగతిని ప్రపంచానికి చాటిచెప్పేలా సమ్మిట్ ప్రాంగణంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం తీర్మానించింది. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమా వేశం గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ముగిసింది. ఈ కేబినెట్ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోమంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలసి మీడియాకు వివరించారు. ఎంపి రఘురామిరెడ్డి కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యంగా హైదరాబాద్, గ్రేటర్ పరిధిలోని సిటిజన్స్ అర్బన్ రీస్ట్రక్చరింగ్ అండ్ ఎకానమీ ప్రాజెక్ట్ పరిధిలో నిర్మించతలపెట్టిన ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపులు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అర్హులైన పేద, మధ్యతరగతి వర్గాలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు స్థలాల కేటాయింపు పక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. ఇకపోతే గ్లోబల్ సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను కేబినెట్ ఏర్పాటు చేయనుంది. గత ఏడాది కంటే ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనుంది. ఫ్యూచర్ సిటీ ప్లాన్‌ను ప్రజలకు వివరించనుంది. తెలంగాణలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మాతో పాటు వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా సదస్సు నిర్వహించనుంది. వివిధ రంగాల్లో తెలంగాణ స్టార్టప్, పరిశ్రమలు సాధించిన విజయాలు.. వివిధ రంగాల కొత్త ఆవిష్కరణల ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర సచివాలయంలో మూడు గంటలపాటు జరిగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయా లు తీసుకున్నారు. గత ఏడాది కంటే ఘనంగా తెలంగా ణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. క్యూర్ పరిధిలోని ఆటోలను ఈవీలుగా మార్చేందుకు ప్రత్యేక పథకం అమలు చేయనున్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించి అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. గతంలో రాష్ట్రంలో 2.81కోట్ల మంది రేషన్‌కార్డు లబ్దిదారులుండగా.. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా 62 లక్షల రేషన్ కార్డులను జారీ చేసిందని తెలిపారు. దీంతో ఆ సంఖ్య 3.42 కోట్లకు చేరిందన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో సబ్ కమిటీతో పాటు సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు చెప్పారు.

# నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉంది

**న్యూఢిల్లీ,ఆగస్టు 14:** నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. నల్సార్ నుంచి 2026లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఆదేశించారు. అది తనకు, విద్యార్థులకు మధ్య సమస్య అని, బీసీఐ జోక్యం ఎందుకు చేసుకుందని అసహనం వ్యక్తం చేశారు.హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ (ఏబీబబితిఇ। ఙాబీసాజీ ఐజీనిబి)ను పిలవొద్దంటూ అక్కడి విద్యార్థులు లేఖ రాసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. వారిపై బీసీఐ ఆగ్రహం వ్యక్తంచేసింది. తాము తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంతవరకూ నల్సార్ యూనివర్సిటీ 2026 బ్యాచ్ న్యాయశాస్త్ర విద్యార్థులెవరినీ న్యాయవాదులుగా నమోదు చేసుకోవద్దంటూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) ఛైర్మన్ మనన్‌కుమార్ మిశ్ర దేశవ్యాప్తంగా ఉన్న బార్ కౌన్సిళ్లకు గురువారం లేఖ రాశారు. ఆ ఉత్తర్వులపై విమర్శలు వ్యక్తమయ్యాయి. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఙాఅః౦) అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ స్పందిస్తూ.. 'రాజ్యాంగబద్ధమైన సంస్థతో విభేదించిన ఒక్కకారణంతో.. న్యాయవాద వృత్తిలో ప్రవేశించే హక్కును నిరాకరిస్తామని విద్యార్థులను బెదిరించకూడదు' అని వ్యాఖ్యానించారు. బీసీఐ స్పందించిన తీరును సీజేఐ సీరియస్‌గా తీసుకున్నారు. 'ఇదంతా పూర్తిగా అనవసరమైన పక్రియ. నేను విద్యార్థిగా ఉన్నప్పుడు నిరసనల్లో చురుగ్గా పాల్గొనేవాడిని. ఇది నాకు, విద్యార్థులకు మధ్య జరిగిన విషయం. జోక్యం చేసుకోవడానికి వా÷–లెవరు..?' అని సీజేఐ ఒకింత ఆగ్రహం వ్యక్తంచేశారు. బీసీఐ ఇచ్చిన సర్క్యులర్లపై వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. నల్సార్ విద్యార్థులు, అధ్యాపకులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని సూచించింది. ఈ నేపథ్యంలో బీసీఐ ఇప్పటికే తన ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది.



# రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తున్నామని చెప్పారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మహేశ్‌కుమార్‌గౌడ్ స్పందించారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. 'కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆవేదన, ఆందోళనను అర్థం చేసుకుంటాం. పార్టీకి సంబంధించి నాలుగు గోడల మధ్య చర్చించాల్సిన అంశాలను బహిరంగంగా మాట్లాడకూడదని హితవు పలికారు. రాజగోపాల్‌రెడ్డి ప్రజా నాయకుడు.. నాకు మంచి మిత్రుడు. గీత దాటి మాట్లాడకూడదు.. ఆయన అలా మాట్లాడటం సరికాదు. సమయం వచ్చినప్పుడు అవకాశాలు ఉంటాయి. ఏం మాట్లాడినా అధిష్ఠానం దృష్టికి వెళ్తుంది. బిల్లుల విషయంలో ఒక క్రమపద్ధతిలో ముందుకెళ్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం మాదిరిగా మేం చేయట్లేదని మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమానికి, కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేనివాళ్లు ప్రభుత్వంలో అధికారాన్ని అనుభవిస్తున్నారంటూ రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు.

# తెలంగాణ పోలీసు శాఖకు అరుదైన గౌరవం

**● పోలీసు శాఖకు మొత్తం 15 రాష్ట్రపతి పతకాలు**



**హైదరాబాద్,ఆగస్టు 14 :** తెలంగాణ పోలీసు శాఖకు అరుదైన గౌరవం దక్కింది. 2026 స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పోలీసు శాఖకు మొత్తం 15 రాష్ట్రపతి పతకాలు ప్రకటించారు. విధి నిర్వహణలో చూపిన ధైర్యసాహసాలు, అంకితభావం, విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పతకాలను ప్రకటించారు. ఇందులో 3 గ్యాలంట్రీ మెడల్స్, 2 విశిష్ట సేవా పతకాలు, 10 ప్రతిభావంతమైన సేవా పతకాలు ఉన్నాయి. వీరత్వానికి ప్రతీకగా అందించే గ్యాలంట్రీ మెడల్స్‌కు తెలంగాణకు చెందిన ముగ్గురు జూనియర్ కమాండోలు ఎంపికయ్యారు. బి. సత్యా రావు, కే. సందీప్ కుమార్, జే. వంశీకృష్ణ ఈ పతకాలను అందుకోనున్నారు. విధి నిర్వహణలో ప్రదర్శించిన ధైర్యసాహసాలు, అసాధారణ తెగువకు గుర్తింపుగా వీరికి ఈ పురస్కారం దక్కింది. దీర్ఘకాలంగా అత్యుత్తమ సేవలు అందించిన పోలీసు సిబ్బందికి ఇచ్చే విశిష్ట సేవా పతకాల విభాగంలో తెలంగాణ నుంచి ఇద్దరిని ఎంపిక చేశారు. విధి నిర్వహణలో నిబద్ధత, సమర్థత, సేవా ప్రస్థానాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.ఇక పోలీసు విధుల్లో ప్రతిభ, అంకితభావం, నిరంతర సేవలను గుర్తిస్తూ మరో 10 మందికి మెరిటోరియస్ సర్వీస్ మెడల్స్ ప్రకటించారు. దీంతో తెలంగాణ పోలీసు శాఖకు ఈసారి మొత్తం 15 పతకాలు దక్కాయి.ప్రతి ఏడాది స్వాతంత్య్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసు, అగ్నిమాపక, హోంగార్డ్స్, పౌర రక్షణ, కారాగార సేవల సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం వివిధ విభాగాల్లో పతకాలను ప్రకటిస్తుంది. వీరత్వానికి గ్యాలంట్రీ మెడల్, అత్యుత్తమ దీర్ఘకాల సేవలకు విశిష్ట సేవా పతకం, ప్రతిభావంతమైన సేవలకు మెరిటోరియస్ సర్వీస్ మెడల్ అందిస్తారు.

# రాజ్యాంగాన్ని గౌరవించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

యవాత్ భారతావని పులకించనుంది. ఈ చరిత్రాత్మక రోజును పునస్కరించుకొని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. రాజ్యాంగాన్ని గౌరవించాలని సూచించిన ఆమె.. న్యాయ వ్యవస్థను, చట్టసభలను మనం గౌరవించాలని ప్రజలకు సందేశమిచ్చారు. తాజాగా లోక్‌సభ్‌లో మొట్టమొదటిసారిగా ఆలపించిన వందేమాతరం గీతాన్ని పౌరులంతా గౌరవించాలని ఈ సందర్భంగా రాష్ట్రపతి కోరారు. వికసిత్ భారత్–2047 లక్ష్యంగా అందరూ పనిచేయాలని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము పిలుపునిచ్చారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని చెప్పారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతినుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. దేశానికి రాజ్యాంగమే దిక్సూచి అని.. దాన్ని గౌరవించాలని కోరారు. 'జన్‌ధన్ ద్వారా దేశవ్యాప్తంగా 59 కోట్ల మందికి బ్యాంకు ఖాతాలు అందించాం. 80 కోట్ల మందికి రేషన్ సరకులు అందజేస్తున్నాం. ఆయుష్మాన్ భారత్ ద్వారా 60 కోట్ల మందికి వైద్యసేవలు అందుతున్నాయి. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాలు బలోపేతమయ్యాయి. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగాలి. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకున్నాం. కుగ్రామాల్లోనూ డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక డిజిటల్ లావాదేవీలు మనదేశంలోనే జరుగుతున్నాయి' అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

# రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట

## - సావర్కర్‌పై వ్యాఖ్యల కేసు కొట్టివేత

**న్యూఢిల్లీ,ఆగస్టు 14:** పరువునష్టం కేసులో లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. వినాయక్ దామోదర్ సావర్కర్‌పై గతంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి దాఖలైన క్రిమినల్ పరువునష్టం కేసును సుప్రీంకొట్టివేసింది. ఈ కేసులో అంతకుముందు లక్నో కోర్టు జారీ చేసిన సమన్లను కూడా కోర్టు రద్దు చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షిల్ నాగుతో కూడిన ధర్మాసనం తాజా ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు విచారణకు అవసరమైన అనుమతిని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నుంచి పొందలేదని, అందువల్ల ఇది విచారణార్హం కాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. దీంతో రాహుల్‌పై నమోదైన క్రిమినల్ పరువునష్టం కేసును కొట్టివేసింది. ఈ పిటిషన్‌పై తమ అనుమతి తీసుకున్నట్టు ఎలాంటి ఆధారాలు తమ వద్ద లేదని చెబుతూ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన వివరణను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. భారత్ జోడో యాత్ర సందర్భంగా 2022, నవంబర్ 17న మహారాష్ట్రలోని అకోలాలో పర్యటిస్తుండగా రాహుల్ గాంధీ.. సావర్కర్‌పై కొన్ని వ్యాఖ్యలు చేశారు.అయితే, రాహుల్ ఉద్దేశపూర్వకంగా సావర్కర్ గౌరవాన్ని తగ్గించే లక్ష్యంతోనే ఈ వ్యాఖ్యలు చేశారని, ఆయన పరువుకు భంగం కలిగించారని ఆరోపిస్తూ నృపేంద్ర పాండే అనే లాయర్.. రాహుల్‌పై ఫిర్యాదు చేశాడు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన లక్నో కోర్టు దీనిపై విచారణ జరిపి, రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేసింది. ఈ నోటీసులను సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ విషయంలో తనపై నమోదైన కేసును కొట్టేయాలని కోరారు.స్పందించిన సుప్రీంకోర్టు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. దీనికి యూపీ ప్రభుత్వం బదులిస్తూ ఒక అఫిడవిట్ సమర్పించింది. ఈ కేసులో రాహుల్ గాంధీపై 153 ఏ సెక్షన్ ప్రకారం కేసు నమోదైందని, దీనిపై విచారణ జరిపేందుకు అవసరమైన అనుమతుల్ని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నుంచి తీసుకోలేదని సుప్రీంకోర్టు గుర్తించింది. యూపీ ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్‌లో కూడా ఈ వివరణ ఉంది. దీంతో రాహుల్ గాంధీపై నమోదైన పిటిషన్‌పై విచారణకు అర్హత లేదని భావిస్తూ.. సుప్రీంకోర్టు ఈ కేసును కొట్టివేసింది. ఇదే సమయంలో.. స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన అంశాల్లో ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దని రాహుల్‌కు సూచించింది.

# బావమరిది మృతికి కెసిఆర్ సంతాపం

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాస్‌రావు నివాసానికి చేరుకున్న కేసీఆర్ నివాళులు అర్పించిన అనంతరం శోకతప్తులైన కుటుంబ సభ్యులను ఓదార్చారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామన్నారు.
ఆయన వెంట కేటీఆర్, హరీశ్ రావు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. కాగా, కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సికింద్రాబాద్‌లోని యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న ఆయన, గురువారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు.

# సిఎం కనుసన్నల్లో నిషేధిత జాబితా

**హైదరాబాద్,ఆగస్టు 14:** తెలంగాణలోని పలువురు ఐఏఎస్ అధికారులపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో భాగంగా కొంతమంది ఐఏఎస్ ఆఫీసర్లు ఉద్దేశపూర్వకంగా భూములను నిషేధిత జాబితాలో పెడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి నుంచి లేదా అయనకు సంబంధించిన వారి నుంచి క్లారిఫికేషన్ వచ్చిన తరువాత వాటిని క్లియర్ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇది నేరుగా సీఎం కనుసన్నల్లోనే జరుగుతోందని ఆరోపణలు గుప్పించారు. భూముల విలువ ఎక్కువగా ఉన్నచోట ఈ తరహా దందా నడుస్తోందని ఎంపీ వ్యాఖ్యానించారు. ఇది కేవలం బాధితుల నుంచి డబ్బులు వసూలు చేయడంలో భాగమే అని అన్నారు. బాధితులు కాళ్లు అరిగేలా కలెక్టర్ కార్యాలయాలు, సబ్ రిజిస్టార్ ఆఫీస్‌ల చుట్టూ తిరుగుతున్నారని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

దిగువ ఉన్నవారికి తెలుపు రంగు కార్డులు, ఎగువనున్నవారికి గులాబీ రంగు కార్డులు ఉండేవి. గులాబీ రంగు కార్డుదారులకు బియ్యం మినహా ఇతర సరుకులు పంపిణీ చేసేవారు. రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీకి పరిమితం కావడంతో గత ప్రభుత్వం గులాబీ కార్డులను రద్దు చేసింది.ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, ఆధునికంగా మార్చే దిశగా ఎలాంటి ట్యాంపరింగ్ చేయడానికి వీలులేని విధంగా ఏటీఎం, పాన్‌కార్డు మాదిరిగా డిజిటలైజేషన్, స్మార్ట్ టెక్నాలజీ ఆధారితంగా పంపిణీ చేసే పీవీసీ కార్డు, చిప్, బార్‌కోడ్, డిజిటల్ వెరిఫికేషన్ వంటి టెక్నాల జీతో స్మార్ట్ రేషన్‌కార్డులు ముద్రించారు. కార్డు స్కాన్ చేయడంతో అందులో ఉన్న కుటుంబ సభ్యులకు పూర్తి సమాచారం వస్తుంది. ఆధునిక భద్రతా ఫీచ ర్లను పొందుపరచి స్మార్ట్ కార్డులు లబ్దిదారులను ఆగస్టు 15 స్వాతంత్య దినోత్సవం రోజు నుంచి లబ్దిదా రులకు చేరనున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే రేషన్ సరుకులు బయోమెట్రిక్ ద్వారా రేషన్ దుకాణాల్లో ఎక్కడైనా సరుకులు పొందే అవకాశం ఉంది. అయితే కొన్ని ప్రాంతాల్లో లబ్దిదా రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. స్మార్ట్ కార్డు ద్వారా రాష్ట్రంలోని ఏ రేషన్ దుకాణంలోనై నా సరుకులు పొందడానికి సులువుగా మారు తుంది. క్యూఆర్ కోడ్ ఉండడంతో కార్డులు డూప్లికేట్ కాకుండా ఉంటుంది. జిల్లాల్లో ప్రస్తుతం రేషన్‌కార్డు కలిగిన లబ్దిదారులందరికీ స్మార్ట్ కార్డులను రేషన్ షాప్‌లో పాత కార్డు చూపించి స్మార్ట్ కార్డును పొందవచ్చు. అంతే కాకుండా టీఎస్ఈపాస్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని కూడా స్మార్ట్ కార్డు తీసుకునే వీలు కల్పిస్తున్నారు. కొత్తగా అందించే స్మార్ట్ రేషన్ కార్డులు ముందు భాగంలో కుటుంబ యజమాని ఫొటో, రేషన్ కార్డు నంబర్, రేషన్ దుకాణం నంబర్ ముద్రిస్తారు. కార్డు వెనకవైపు కుటుంబ సభ్యుల వివరాల తో పాటు ఇతర అవసరమైన సమాచారాన్ని పొందుపరిచారు.

# రామప్ప దేవాలయనకు పూజ వివరములు సూచిక బోర్డును బహూకరించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్





మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయంనకు జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున దేవాలయ పూజ వివరములు, నియమ నిబంధనల సూచిక బోర్డు ( స్టీల్) ను రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాధం ప్రవీణ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి ఎలగందుల మోహన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్ లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్, అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లకు అందజేశారు. ఈ సందర్భంగా వారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపంలో ఈవో స్వామి వారి శేషావస్త్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ కో ఆర్డినేటర్ కుమారస్వామి, టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్, టూరిస్ట్ పోలీస్ అరుణ్ కుమార్, దేవాదాయ శాఖ సిబ్బంది మార్క సంతోష్, దామోదర్ తథితరులు పాల్గొన్నారు

# మొగుళ్ళపల్లి మండలానికి దక్కిన అరుదైన గౌరవం

**-ఉత్తమ తహసీల్దారుగా జాలీ సునీతా రెడ్డి**

**-హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, ప్రజలు**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి ఆగస్ట్ 14( పీపుల్స్ న్యూస్)**
–80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా అవార్డును అందుకోనున్న తహసీల్దార్ మొగుళ్లపల్లి మండలానికి అరుదైన గౌరవం దక్కింది. 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రైతులకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ..ఉత్తమ సేవలను అందించిన తహసీల్దార్ జాలీ సునీతా రెడ్డి జిల్లాలో ఉత్తమ తహసీల్దార్ అధికారిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆగస్టు 15న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకోనున్నారు. కాగా ఉత్తమ మండల తహసీల్దార్ అధికారిగా ఎన్నికైన మొగుళ్ళపల్లి తహసీల్దార్ జాలీ సునీతా రెడ్డిని ప్రజా, ప్రతినిధులు, మండల అధికారులు, ప్రజలు ఆమెను అభినందిస్తున్నారు. నిరంతరం మొగుళ్ళపల్లి మండల ప్రజలు, రైతులకు అందుబాటులో ఉంటూ..ప్రజా సేవే లక్ష్యంగా అనునిత్యం పనిచేస్తున్న ఆమెకు అవార్డు రావడం మొగుళ్లపల్లి మండలానికి దక్కిన అదృష్టంగా భావిస్తున్నామని మండలంలోని మేధావులు, అధికారులు, రెవెన్యూ సిబ్బంది, తోటి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


# మైనేని ప్రసన్న జయంతి సందర్భంగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

- **నేడు భాగ్యనగర్ కాలనీలో వైద్య శిబిరం**
- **బసవతారకం ఆసుపత్రి వైద్య బృందంతో ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు......**
- **30 ఏళ్లు దాటిన మహిళలు, అనుమానాస్పద లక్షణాలు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలి: రాహుల్ ప్రదీప్**









**బాలానగర్ ఆగస్టు 14 ( పీపుల్స్ న్యూస్)**
క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన వైద్య చికిత్స పొందేలా ప్రోత్సహించేందుకు ఆగస్టు 15న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సీనియర్ జర్నలిస్ట్, మైత్రి కన్‌స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ దాసరి రాహుల్ ప్రదీప్ తెలిపారు. తన మాతృమూర్తి మైనేని ప్రసన్న జయంతిని పురస్కరించుకుని ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమంగా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా మాతృమూర్తి జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలిపే ప్రయత్నంలో భాగంగానే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకుకూకట్‌పల్లి పరిధిలోని భాగ్యనగర్ కాలనీలో మంత్రి గోల్డ్ అండ్ డైమండ్స్ వెనుక భాగంలో ఈ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించనున్నారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుంది.ప్రతిష్టాత్మకమైన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్‌కు చెందిన వైద్య నిపుణుల బృందం శిబిరంలో పాల్గొని ప్రజలకు అవసరమైన ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించనుంది. క్యాన్సర్‌కు సంబంధించిన అనుమానిత లక్షణాలను గుర్తించడంతో పాటు, అవసరమైన వారికి తదుపరి వైద్య పరీక్షలు, చికిత్సకు సంబంధించిన సూచనలు అందించనున్నారు.

**-- ఎవరెవరు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలి?**

క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం ద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించుకునే అవకాశం ఉంటుందని రాహుల్ ప్రదీప్ తెలిపారు. ముఖ్యంగా 30 ఏళ్లు దాటిన మహిళలు పొగాకు ఉత్పత్తులు వినియోగించే వారు, మద్యం అలవాటు ఉన్నవారు కుటుంబంలో క్యాన్సర్ వ్యాధి చరిత్ర ఉన్నవారు శరీరంలో అనుమానాస్పద మార్పులు లేదా లక్షణాలు కనిపిస్తున్నవారు దీర్ఘకాలంగా తగ్గని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

**-- క్యాన్సర్‌పై అవగాహన ప్రతి ఒక్కరి బాధ్యత..........**

క్యాన్సర్ అంటే భయపడాల్సిన వ్యాధి మాత్రమే కాదని, వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి వైద్యుల సలహా మేరకు చికిత్స పొందడం అత్యంత కీలకమని రాహుల్ ప్రదీప్ పేర్కొన్నారు. క్యాన్సర్‌పై ప్రజల్లో అపోహలు తొలగించి, ముందస్తు పరీక్షల ప్రాధాన్యతను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. "క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండడం మనందరి బాధ్యత. వ్యాధి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ముందుగానే వైద్య పరీక్షలు చేయించుకోవాలి. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి" అని రాహుల్ ప్రదీప్ కోరారు.

**-- వైద్య శిబిరంతో పాటు అన్నసమారాధన........**

ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరంతో పాటు అదే ప్రాంగణంలో మధ్యాహ్నం 1 గంటకు అన్నసమారాధన కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మాతృమూర్తి మైనేని ప్రసన్న జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమానికి స్థానికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని రాహుల్ ప్రదీప్ విజ్ఞప్తి చేశారు.ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు.. ముందస్తు పరీక్షలే రక్షణకు తొలి అడుగు అనే సందేశంతో నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని, తమ కుటుంబ సభ్యులు, బంధువులు, పరిచయస్తులకు కూడా సమాచారం అందించాలని నిర్వాహకులు కోరారు.

# దౌల్తాబాద్ లో ప్రతి సోమవారం ప్రజావాణి.

**- సోమవారం రండి.. సమస్య చెప్పండి.**

**దౌల్తాబాద్, ఆగస్టు 14**
ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించేందుకు మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అఫ్జలుద్దీన్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇకపై ప్రతి సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.మండలంలోని ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, వినతులను ప్రజావాణిలో నేరుగా అధికారులకు అందజేయవచ్చని తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుంచి ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి, సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తామని, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నగదు అందజేత



**రాజాపేట ఆగస్టు 14** రాజాపేట మండలం బొందుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న పోటీలలో క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధాన కోసం కొండూరి బాలమ్మ మల్లయ్య ల జ్ఞాపకార్థశీ కుమారుడు కొండూరి స్వామి 5000/- రూపాయలు నగదు శుక్రవారం ప్రధానోపాధ్యాయులు కు అందజేశారు. గత ఏడాది కూడా ఉత్తమ విద్యార్థులకు బహుమతులు కొండూరి స్వామి అందజేస్తూ ప్రోత్సహించడం పట్ల గ్రామస్తులు పిల్లల తల్లిదండ్రులు అభినందించారు

# కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి : ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల, ఆగస్టు 14**
కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయంలో అమ్మవారిని శాకాంబరీ దేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీ సమేతంగా పాల్గొన్నారు ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాలతో అమ్మవారికి అభిషేకం, గణపతి పూజ, మండపారాధన, గోపూజ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు ఆలయానికి చేరుకుని అమ్మవారికి వడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



శ్రావణమాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్న ఆలయ చైర్మన్, డైరెక్టర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీత రమేష్, వైస్ చైర్‌పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ప్రధాన అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దులపురి కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్య యాదవ్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగయ్య, జిట్ట సాయిలు, బెలిదే సత్యనారాయణ, ఆలయ అధికారి ఏనుగు నరసింహారెడ్డితో పాటు పలువురు నాయకులు, భక్తులు, పట్టణ ప్రముఖులు, సేవకులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ పేరుతో భయాందోళనలకు గురిచేసిన వ్యక్తిపై కేసు నమోదు నిందితుడి అరెస్ట్

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 14 (పీపుల్స్ న్యూస్) :** యూట్యూబ్ ఛానెల్ రిపోర్టర్ పేరుతో మహిళను భయాందోళనలకు గురిచేసి అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిపై మెహదీపట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు మెహదీపట్నం సీఐ ఎస్. మల్లేశ్ తెలిపారు.వివరాల ప్రకారం. టోలిచౌకి పరిధిలోని రాహుల్ కాలనీకి చెందిన ఆరిఫ్ హుస్సేన్ (32) అనే వ్యక్తి 'ఎస్ఎన్జెడ్ యూ ట్యూబ్ న్యూస్ చానల్ లో రిపోర్టర్‌గా పనిచేస్తున్నాడు. అతడు తన రిపోర్టర్ హోదాను అడ్డుపెట్టుకుని ఫిర్యాదుదారురాలిని బెదిరించి, భయాందోళనలకు గురిచేశాడు. బాధితురాలు (31) శుక్రవారం ఉదయం ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు తక్షణమే స్పందించి కేసు నమోదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో చట్టంలోని సెక్షన్ 7 తీ/ఉ 8 కింద క్రైమ్ నంబర్ నమోదు చేయడం జరిగింది. అనంతరం నిందితుడు ఆరిఫ్ హుస్సేన్‌ను అదుపులోకి తీసుకుని, న్యాయస్థానం ఎదుట హాజరుపరచి రిమాండ్‌కు తరలించారని సీఐ తెలిపారు."ఎవరైనా తమ హోదా, పదవులను చూపి బెదిరింపులకు లేదా భయాందోళనలకు గురిచేస్తే ధైర్యంగా నిలబడి పోలీసులను ఆశ్రయించాలి. బాధితులు లేదా ప్రజలు వెంటనే డయల్-112 కి సమాచారం అందిస్తే తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



# ఎన్టీపీసీ రామగుండంలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ప్రదర్శన




**రామగుండం ఎన్టీపీసీ,ఆగస్టు 14 (పీపుల్స్ న్యూస్)** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎన్టీపీసీ రామగుండం ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' ప్రత్యేక ప్రదర్శన ఆగస్టు 13 నుంచి 20వ తేదీ వరకు కొనసాగనుందని రామగుండం ఎన్టీపీసీ ఎక్సిక్యూటీవ్ డైరెక్టర్ (ఈ డి) చందన కుమార సమంత తెలిపారు.దేశభక్తి, ఐక్యత, జాతీయ గౌరవం, జాతీయ గుర్తింపును పెంపొందించేలా ప్రదర్శనను ఏర్పాటు చేశామన్నారు జాతీయ జెండా త్రివర్ణ పతాకం ప్రాధాన్యతతో పాటు భారత స్వాతంత్ర్య పోరాటం, జాతీయ పతాకం ప్రస్థానం, దేశ చరిత్రకు సంబంధించిన అంశాలను ప్రదర్శనలో ఆకట్టుకునే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమానికి శుక్రవారం ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్అండ్‌టీ) చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో దీప్తి మహిళా సమితి (డీఎంఎస్) అధ్యక్షురాలు రాఖీ సమంత పాల్గొన్నారు.ఎన్టీపీసీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, టౌన్‌షిప్ నివాసితులు ప్రదర్శనను సందర్శించి 'హర్ ఘర్ తిరంగా' స్ఫూర్తిని చాటాలని నిర్వాహకులు కోరారు.దేశభక్తి భావాన్ని పెంపొందిస్తూ జాతీయ ఐక్యతను చాటేలా ఎన్టీపీసీ రామగుండం చేపట్టిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంటోంది.

# రామగుండం ఎన్టీపీసీ లో సి ఐ ఎస్ ఎఫ్ జవాన్ల తిరంగా యాత్ర



**రామగుండం ఎన్టీపీసీ,ఆగస్టు 14 (పీపుల్స్ న్యూస్)** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా రామగుండం ఎన్టీపీసీ లో శుక్రవారం సాయంత్రం తిరంగా యాత్ర (బైక్ ర్యాలీ)సి ఐ ఎస్ ఎఫ్ కమాండెంట్ నవనీత్ కౌర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఎన్టీపీసీ లేబర్ గేట్ కాకతీయ ఆర్చ్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ మెడిపల్లి సెంటర్, మున్సిపల్ జంక్షన్, గోదావరిఖని చౌరస్తా, మార్కండేయ కాలనీ, శాంతినగర్, గౌతమి నగర్ మీదుగా సాగింది. అనంతరం ఎన్టీపీసీ పీటీసీ ఎన్ సెంటర్ నుంచి తిరిగి సి ఐ ఎస్ ఎఫ్ హెడ్ క్వార్టర్స్‌కు చేరుకుంటుందని పేర్కొన్నారు.ర్యాలీలో సుమారు 50 బైక్‌లతో 100 మంది పాల్గొన్నాయని అన్నారు. జాతీయ జెండాలతో దేశభక్తిని పెంపొందించడం కోసం ఈ ర్యాలీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లో మరింత పెంపొందించేలా కార్యక్రమం దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమాండెంట్ ఎగ్జిక్యూటివ్ ఎస్ ఏ రాజ్, డిప్యూటీ కమాండెంట్ ఫైర్ వో బి కే శాస్త్రీ సి ఐ ఎస్ ఎఫ్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

# పైలాన్ ప్రత్యేక కథనం

- ములుగు నుంచి తొలి అడుగు.. కొత్త అధ్యాయానికి నాంది.
- రాష్ట్ర గ్రామీణ రహదారుల అభివృద్ధికి ములుగు జిల్లా వేదిక.
- రూ.16,007 కోట్ల భారీ ప్రణాళికకు 16న శ్రీకారం.
- 2,145 రహదారులు.. 7,448 కిలోమీటర్ల మేర అభివృద్ధి.
- పైలాన్ ఆవిష్కరించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.








**ములుగు జిల్లా ప్రతినిధి అగార్14(పీపుల్స్ న్యూస్)** రాష్ట్ర గ్రామీణ రవాణా రంగంలో సరికొత్త అధ్యాయానికి ములుగు జిల్లా వేదిక కానుంది. గ్రామాలు, మండల కేంద్రాలు, ప్రధాన రహదారుల మధ్య మెరుగైన అనుసంధానం కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న భారీ రహదారి అభివృద్ధి కార్యక్రమానికి ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ములుగు నుంచి శ్రీకారం చుట్టనున్నారు. సుమారు రూ.16,007 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ కార్యక్రమానికి గుర్తుగా ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు.
రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు తొలి దశలో 2,145 రహదారులను సుమారు 7,448 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేయనున్నారు. గ్రామ పంచాయతీల నుంచి మండల కేంద్రాలకు, అక్కడి నుంచి ప్రధాన రహదారులకు నిరంతర అనుసంధానం కల్పించేలా ఈ ప్రణాళికను రూపొందించారు.గ్రామీణ రవాణా వ్యవస్థను సమూలంగా మార్చడంతో పాటు పల్లెల నుంచి పట్టణ ప్రాంతాల వరకు మెరుగైన రహదారి అనుసంధానం కల్పించాలనే దూరదృష్టితో ప్రభుత్వం బృహత్తర కార్యాచరణకు రూపకల్పన చేసింది. ప్రతి గ్రామాన్ని మండల కేంద్రంతో రెండు వరుసల రహదారితో, మండల కేంద్రాన్ని జిల్లా కేంద్రంతో నాలుగు వరుసల రహదారితో, జిల్లా కేంద్రాన్ని రాష్ట్ర కేంద్రంతో ఆరు వరుసల రహదారితో అనుసంధానించాలన్నది ప్రభుత్వ లక్ష్యం.
పంచాయతీరాజ్ పరిధిలోని రహదారులను పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసేలా ప్రణాళిక రూపొందించారు. ప్రభుత్వం, బ్యాంకులు, నిర్మాణ సంస్థల భాగస్వామ్యంతో ఆర్థిక వనరులను సమకూర్చుకొని ఈ భారీ రహదారి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో కార్యరూపంలోకి తీసుకురానున్నారు.
మెరుగైన రహదారులు గ్రామీణ ప్రజల జీవన విధానంలో ప్రత్యక్ష మార్పు తీసుకురానున్నాయి. రైతులు తమ పంటలను మార్కెట్లకు సులభంగా తరలించుకోవడం, విద్యార్థులు విద్యాసంస్థలకు సౌకర్యవంతంగా చేరుకోవడం, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు వేగంగా అందుకోవడం, ఉపాధి అవకాశాలు విస్తరించడం వంటి అనేక ప్రయోజనాలు కలుగనున్నాయి.
ముఖ్యంగా అటవీ, గిరిజన ప్రాంతాలు అధికంగా ఉన్న ములుగు వంటి జిల్లాలకు మెరుగైన రహదారి అనుసంధానం అభివృద్ధికి కీలకంగా మారనుంది. రహదారుల నిర్మాణాన్ని హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో చేపట్టనున్నారు. నిర్మాణ వ్యయంలో ప్రభుత్వం, నిర్మాణ సంస్థలు భాగస్వామ్యం కానుండగా, పనులు పూర్తయిన అనంతరం కూడా నాణ్యతకు ప్రాధాన్యం ఇచ్చేలా దీర్ఘకాలిక నిర్వహణ విధానాన్ని అమలు చేయనున్నారు. నిర్మాణం పూర్తయిన తర్వాత 15 సంవత్సరాల పాటు సంబంధిత నిర్మాణ సంస్థలే రహదారుల నిర్వహణ బాధ్యతలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించారు. దీంతో రహదారుల నిర్మాణంతో పాటు వాటి నాణ్యత, మన్నికకు కూడా భరోసా కలగనుంది.
ఈ బృహత్తర రహదారి అభివృద్ధి కార్యక్రమానికి ములుగు జిల్లా వేదిక కావడం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గం నుంచే, ఆమె శాఖకు సంబంధించిన రాష్ట్రస్థాయి ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుండటం విశేషం. అటవీ, గిరిజన, ఏజెన్సీ ప్రాంతాలు అధికంగా ఉన్న ములుగు జిల్లాను ప్రారంభ వేదికగా ఎంపిక చేయడం ద్వారా మారుమూల ప్రాంతాల రహదారి అనుసంధానానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం స్పష్టమవుతోంది. గ్రామీణ, గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి మెరుగైన రహదారులే కీలకమన్న లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమం ములుగు నుంచే ప్రారంభం కావడం జిల్లాకు గర్వకారణంగా నిలవడంతో పాటు, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి మరింత ఊతమివ్వనుంది.

# హైదరాబాద్ పోలీస్ అధికారులకు రెండు సేవా పతకాలు

- సేవా పతక గ్రహీతలకు సీపీ సజ్జనార్ ఘన సత్కారం









**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 14 (పీపుల్స్ న్యూస్) :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ ప్రకటించిన ప్రతిష్ఠాత్మక సేవా పతకాలకు ఎంపికైన అధికారులను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ ఘనంగా సత్కరించారు.రాష్ట్రపతి విశిష్ట సేవా పతకానికి ఎంపికైన సికింద్రాబాద్ జోన్ అదనపు డీసీపీ జే.నర్సయ్య, విశిష్ట సేవా పతకం వరించిన సైబర్ క్రైమ్ ఏసీపీ ఆర్జీ శివమారుతిలను శుక్రవారం సీపీ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా సీపీ సజ్జనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావం, అత్యుత్తమ నిబద్ధత ప్రదర్శించినందుకే అధికారులకు ఈ అత్యున్నత పురస్కారాలు దక్కాయని కొనియాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో అదనపు డీసీపీ నర్సయ్య, సైబర్ నేరాల నియంత్రణ, సాంకేతిక దర్యాప్తులో ఏసీపీ శివమారుతి కనబరిచిన ప్రతిభ ప్రశంసనీయమన్నారు. జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక పతకాలు సాధించడం ద్వారా హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ కీర్తిప్రతిష్ఠలను మరింత పెంచారని, వీరి సేవలు ఇతర పోలీసు అధికారులకు, సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే అంకితభావంతో ప్రజాసేవలో కొనసాగుతూ మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.అధికారుల విశేష సేవల నేపథ్యం అదనపు డీసీపీ జే.నర్సయ్య:1991లో ఎస్సైగా చేరి 35 ఏళ్లుగా సుదీర్ఘ సేవలందిస్తున్నారు. పలు కీలక కేసుల దర్యాప్తు, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. గతంలో ఈయన 'ఇండియన్ పోలీస్ మెడల్' (ఐపీఎం) సహా పలు పతకాలు అందుకున్నారు. సైబర్ క్రైమ్ ఏసీపీ ఆర్జీ శివమారుతి:1995లో ఎస్సైగా చేరి 31 ఏళ్లుగా సేవలందిస్తున్నారు. రూ.127 కోట్ల పాన్-ఇండియా సైబర్ మోసాల నెట్‌వర్క్‌ను 'ఆపరేషన్ ఆక్టోపస్' ద్వారా ఛేదించి గుర్తింపు పొందారు. దర్యాప్తులో ప్రతిభకు గాను 2022లో 'కేంద్ర హోంమంత్రి పతకం' సాధించారు.ఈ కార్యక్రమంలో అదనపు సీపీ యం.శ్రీనివాస్, జాయింట్ సీపీ (ఎస్బీ), నార్త్ రేంజ్ శాంతిభద్రతల జాయింట్ సీపీ .ఎస్.ఎం.విజయ్‌కుమార్, డీసీపీలు కిరణ్ ఖారే ,ఎస్. శ్రీనివాస , ఎమ్. చైతన్య కుమార్ , లావణ్య నాయక్ జాదవ్ (వుమెన్ సేఫ్టీ వింగ్), డి. రాజేష్ (శంషాబాద్ జోన్), జె. రాఘవేందర్ రెడ్డి (గోల్కొండ జోన్), ఎ. రమణా రెడ్డి (జూబ్లీహిల్స్) తదితర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొని పతక గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన నగర మాజీ గ్రంథాలయ డైరెక్టర్





**అడ్డగుట్ట, ఆగస్టు 14 (పీపుల్స్ న్యూస్) :** అడ్డగుట్ట సి సెక్షన్ లో జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను నగర మాజీ గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్ గురువారం రాత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా లింగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... సికింద్రాబాద్ శాసనసభ్యులు తిగుళ్ల పద్మారావు గౌడ్ సహకారంతో డివిజన్లో అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తున్నామని ఆయన అన్నారు. అంతేకాకుండా ప్రజా అవసరాలకు అను గుణంగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్న రోడ్డు సమస్యను ప్రత్యేక చొరవతో పరిష్కరించిన సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గారికి, మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి గార్లకు ఈ సందర్భంగా బస్తీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీహె చ్ఎంసీ ఎఈ ఖాసీం,సలీం పార్టీశ్రేణులు చిన్న, సాయి, రాజు, పవన్, కనకయ్యా, కిరణ్, గోపాల్, సుధాకర్, సందీప్, పాల్గొన్నారు.

# వాహనం దొంగతనానికి పాల్పడిన ఇద్దరు పాత నేరస్థుల అరెస్ట్

## ●రూ. 3,50,000 విలువైన కారు, మొబైళ్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం







**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 14 (పీపుల్స్ న్యూస్) :** వాహనం దొంగతనానికి పాల్పడిన ఇద్దరు పాత నేరస్థులను టోలిచౌకి పోలీసులు అరెస్ట్ చేసి రూ. 3,50,000 విలువైన కారు, మొబైళ్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ నగర కమిషనరేట్ పరిధిలోని టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కారు దొంగతనం కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు పాత నేరస్థులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి దొంగిలించిన ఆస్తితో పాటు నేరానికి ఉపయోగించిన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువుల మొత్తం విలువ సుమారు రూ. 3,50,000 ఉంటుందని అధికారులు వెల్లడించారు. వివరాల ప్రకారం...... మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌కు చెందిన మిన్హాజ్ అహ్మద్ సిద్ధిఖీ ఈ నెల 12వ తేదీ ఉదయం 08:30 గంటలకు టోలిచౌకి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సూర్యనగర్‌లోని సఫా టవర్స్ పార్కింగ్ ప్రాంగణంలో నిలిపివుంచిన తన మహీంద్రా స్కార్పియో కారు (ఎంహెచ్ 20సీహెచ్ 3020) అందులోని డ్రైవర్ వినియోగిస్తున్న వన్‌ప్లస్ 11= మొబైల్ ఫోన్ చోరీకి గురైనట్లు తెలిపారు. ఆగస్టు 12న తెల్లవారుజామున 3:00 గంటల సమయంలో డ్రైవర్ కారులో నిద్రపోతుండగా, గుర్తుతెలియని వ్యక్తులు కారు తాళాలు, ఫోన్‌ను దొంగిలించారు. అనంతరం డ్రైవర్, వాచ్‌మెన్ తాళాల కోసం వెతుకుతున్న సమయంలో నిందితులు కారుతో సహా పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు టోలిచౌకి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.నిందితులు టోలిచౌకి ఎక్స్ రోడ్ వద్ద చోరీ చేసిన వాహనాన్ని విక్రయించి, ఆ డబ్బుతో ముంబైకి పారిపోయేందుకు యత్నిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన నిందితులను చాంద్రాయణగుట్ట బండ్లగూడ ప్రాంతానికి చెందిన రాపిడో డ్రైవర్, కార్ డీలర్ ఎంబీ మహమ్మద్ ముఖ్తదార్ ఉర్ రెహమాన్ అలియాస్ అయాన్ మాలిక్ అలియాస్ నాటీ (23), మరియు షాహీన్ నగర్‌కు చెందిన ఏసీ టెక్నీషియన్ షేక్ ఆకిఫుద్దీన్ షరీఫ్ (21) లుగా గుర్తించారు. నిందితుల నుంచి దొంగిలించిన మహీంద్రా స్కార్పియో కారు, వన్‌ప్లస్ 11= ఫోన్, శామ్‌సంగ్ గెలాక్సీ వీ04 ఫోన్‌తో పాటు నేరానికి ఉపయోగించిన యమహా =15 బైక్ (టీ04ట=5471) ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులిద్దరూ గతంలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో దృష్టి మళ్లించి దొంగతనాలకు (్ఞవత్అశీఅ ణఱఙవతీంఱశీఅ) పాల్పడిన పాత నేరస్థులని విచారణలో తేలింది. ూ1 ఎనిమిది రోజుల క్రితమే జైలు నుంచి బెయిల్‌పై బయటకు వచ్చాడు. బయటకు వచ్చిన తర్వాత జాలీ జల్సాల కోసం డబ్బు సంపాదించడానికి ూ2 తో కలిసి మళ్లీ దొంగతనాలకు శ్రీకారం చుట్టాడు. నిందితుడు ూ1 పై నాంపల్లి, కాంచన్‌బాగ్, ఫిల్మ్‌నగర్, మలక్‌పేట్ పోలీస్ స్టేషన్లలో ఆరు కేసులు నమోదు కాగా, ూ2 పై నాంపల్లి, ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్లలో మూడు కేసులు నమోదై విచారణలో ఉన్నాయి.

# అక్రమంగా మినీ గ్యాస్ సిలిండర్ల తయారీ, రవాణా గుట్టురట్టు

## నలుగురి అరెస్ట్, 750 సిలిండర్లు సీజ్













**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 14 (పీపుల్స్ న్యూస్) :** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మినీ గ్యాస్ సిలిండర్లను తయారు చేస్తూ, రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును రాజేంద్రనగర్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. ఈ వ్యవహారంలో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 750 మినీ గ్యాస్ సిలిండర్లు, ఒక బొలేరో వాహనం , 7 తయారీ యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 12వ తేదీన నమ్మదగిన సమాచారం మేరకు శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలోని గగన్ పహాడ్ మెయిన్ రోడ్డు వద్ద రాజేంద్రనగర్ జోన్ టాస్క్‌ఫోర్స్ బృందం ఒక బొలేరో వాహనాన్ని తనిఖీ చేసింది. రాజాపూర్ నుండి హైదరాబాద్‌కి 400 మినీ గ్యాస్ సిలిండర్లను అక్రమంగా రవాణా చేస్తున్న మహమ్మద్ అబ్దుల్ హన్నాన్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అరెస్టయిన అబ్దుల్ హన్నాన్‌ను విచారించగా, మహమ్మద్ భోలేషా సూచనల మేరకు తాను ఈ సిలిండర్లను రవాణా చేస్తున్నట్లు తెలిపాడు. దీంతో టాస్క్‌ఫోర్స్ బృందం భోలేషాను అదుపులోకి తీసుకుంది. తనకు ట్రూప్ బజార్‌కు చెందిన మహమ్మద్ షకీల్ వీటిని సరఫరా చేస్తున్నట్లు భోలేషా వెల్లడించడంతో షకీల్‌ను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ముగ్గురు నిందితులను ఆర్‌జీఐఏ పోలీసులకు అప్పగించగా, వారిపై క్రైమ్ నంబర్ 371/2026 కింద కేసు నమోదు చేశారు.అనంతరం మహమ్మద్ షకీల్‌ను లోతుగా విచారించగా, రాజాపూర్ గ్రామంలోని ఒక గోదాములో ఎలాంటి అనుమతులు, పత్రాలు లేకుండా అక్రమంగా మినీ గ్యాస్ సిలిండర్లను తయారు చేసి హైదరాబాద్‌కి రవాణా చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. షకీల్ ఇచ్చిన సమాచారంతో రాజాపూర్ గ్రామంలోని తయారీ కేంద్రాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి, ఢిల్లీలోని మోతీనగర్‌కు చెందిన కార్మికుడు ఎండీ దిల్‌షాద్ (45) ను అరెస్ట్ చేశారు. అక్కడ తయారీకి ఉపయోగిస్తున్న 7 యంత్రాలు, మరో 350 మినీ సిలిండర్లను సీజ్ చేసి రాజాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. రెండు కేసుల్లో కలిపి మొత్తం నలుగురు నిందితులను అరెస్ట్ చేయగా... 750 మినీ గ్యాస్ సిలిండర్లు, ఒక బొలేరో వాహనం, 7 సిలిండర్ల తయారీ యంత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ పర్యవేక్షణలో, డిసిపి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అడిషనల్ డిసిపి కే.ఎస్. రావు సూచనలతో ఆర్‌జీఐఏ ఇన్‌స్పెక్టర్ బి. సంజీవులు, రాజేంద్రనగర్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కె. రవి , సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించిన ఈ ఆపరేషన్ ను ఉన్నతాధికారులు అభినందించి, వారి పురస్కారాలను ప్రకటించారు.

# బోయిన్‌పేట్ ముదిరాజ్ సంఘం కమిటీ హాల్ నిర్మాణ పనులకు శ్రీకారం



**మంథని, ఆగస్టు 14:** బోయిన్‌పేట్ ముదిరాజ్ సంఘం కమిటీ హాల్ నిర్మాణ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మొదటి విడతగా రూ.15 లక్షలు, రెండో విడతగా రూ.20 లక్షల నిధులు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా కమిటీ హాల్ నిర్మాణ పనులకు ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డి, 7వ వార్డు కౌన్సిలర్ జంబోజు సమ్మయ్య, ఏఈ మౌనికతో పాటు బోయిన్‌పేట్ ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.కమిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# చైర్మన్,కమిషనర్ నేతృత్వంలో డ్రై ఫ్రైడే

## - డెంగ్యూ,మలేరియాపై అవగాహన




**పెబ్బేరు ఆగస్టు 14** పురపాలక పరిపాలన కమీషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 10వ వార్డులో శుక్రవారం డ్రై డే ఫ్రైడే, డెంగ్యూ,మలేరియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఇళ్ల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, జ్వరం, దగ్గు లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఆశా కార్యకర్తలకు తెలియజేయాలని సూచించారు.వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తేనే డెంగ్యూ, మలేరియా వ్యాప్తి చేసే దోమల లార్వా గుడ్లు పెట్టకుండా ఉంటుందని తెలిపారు. ఇళ్లలో చెత్తను మున్సిపల్ చెత్త ఆటోలోనే వేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, కమిషనర్ గణేష్, కౌన్సిలర్ మన్యం, మెప్మా కోఆర్డినేటర్ రాధ, వార్డు ఆఫీసర్ ధర్మతేజ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్ కుమార్, మండల ఆరోగ్య విస్తరణ అధికారి దామోదర్, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్,ఏఎన్ఎం శారద,ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెంచువాడ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత దుస్తుల పంపిణీ



**పెబ్బేరు,ఆగస్టు 14** స్థానిక చెంచువాడ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఏకరూప ఉచిత దుస్తులను మండల విద్యాధికారి జయరాములు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ ఏడాది నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన రంగు, మెరుగైన కుట్టుతో కూడిన యూనిఫాంలను అందిస్తున్నామని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మౌలిక సదుపాయాలు కూడా కల్పిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు జి నరసింహగౌడ్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ పార్వతి శివసాయి,మెప్మా కోఆర్డినేటర్ రాధ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి,చిన్న రాములు, ఉపాధ్యాయులు స్వాతి,మాధురి,రాధ ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ కృష్ణవేణి,పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బారువలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' వేడుకలు

**బారువ, 14**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ఘనంగా జాతీయ పతాకాల ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి రామారావు గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్.ఎస్.ఎస్. (చీూూ) యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీమతి స్నేహలత పల్లి మరియు యూనిట్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ తెప్పల రాజేంద్ర ప్రసాద్‌లు ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని, చేతిలో జాతీయ జెండాలతో బారువ వీధుల్లో దేశభక్తి నినాదాలు చేస్తూ ఘనంగా ర్యాలీ నిర్వహించారు. దేశ స్వాతంత్ర్య వజ్రోత్సవాల స్ఫూర్తిని చాటుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగరేయాలని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

శనివారం, ఆగస్టు 15, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 6


## బాధితునికి పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**పెబ్బేరు ఆగస్టు14** పట్టణ కేంద్రానికి చెందిన హమాలి బాలకృష్ణ ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొం దుతున్నాడు.విషయం తెలుసుకున్న మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవా రం ఆస్పత్రికి వెళ్లి బాలకృష్ణను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు అడిగి తెలు సుకున్నారు. బాధితుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సంద˘ర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు వల్లపు రెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి, ఖాదర్ బాషా పాల్గొన్నారు.


## బీబీ జైనబ్బి అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

### -చద్దార్ సమర్పణ, ప్రత్యేక ప్రార్థనలు,
### -మాజీ ఎమ్మెల్యేని సన్మానించిన దర్గా కమిటీ సభ్యులు.



**ఉరవకొండ, 14 ఆగస్టు :** అనంతపురం జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఉరవకొండ బీబీ జైనబ్బి దర్గా ఉరుసు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం రాత్రి వైఎస్ఆర్‌సీపీ ఉరవకొండ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి దర్గాను సందర్శించారు.ముందుగా గల్ఫ్, చద్దార్‌తో ఊరేగింపుగా దర్గాకు చేరుకున్న విశ్వేశ్వరరెడ్డి.. బీబీ జైనబ్బి అమ్మవారి సమాధికి చద్దార్ సమర్పించారు. అనంతరం మత పెద్దలతో కలిసి దర్గా సంప్రదాయం ప్రకారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉరుసు ఉత్సవాలకు హాజరైన హిందూ, ముస్లిం భక్తులకు విశ్వేశ్వరరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దర్గా కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి మహర్దశ - విమానాశ్రయం, రైల్వేలైన్ పారిశ్రామిక కారిడార్‌తో సరికొత్త రూపు



**ఆదిలాబాద్** ఎయిర్‌పోర్టు మంజూరు, మెగా పారిశ్రామిక కారిడార్, మరోవైపు ఆర్మూర్ రైల్వేలైన్?కు వేగంగా అడుగులు పడుతున్నాయి. మొత్తంగా ఆదిలాబాద్ జిల్లాకు మహర్దశ పట్టనుందని తెలుస్తోంది. స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వరాలు కురిపిస్తుండటంతో అనుకున్నవన్నీ పూర్తయినట్లయితే స్థానికంగా ఉన్న వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది. వివిధ పరిశ్రమల అనుబంధ విభాగాలు రానుండటంతో ఆదిలాబాద్ సమగ్ర అభివృద్ధికి అడుగులు పడనున్నాయి.విమానాశ్రయం కల నెరవేరనుంది : ఆదిలాబాద్?లో రక్షణ శాఖకు చెందిన 369 ఎకరాల విశాలమైన స్థలం ఉన్నప్పటికీ విమానం ఎక్కే భాగ్యం కోసం ఎంతోమంది స్థానికులు ఎదురుచూస్తుండగా తాజాగా ఆ కల నెరవేరబోనుంది. ఐఏఎఫ్, ఏఏఐ(ఎయిర్?పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా) సంయుక్తంగా ఏర్పాటుచేసే విమానాశ్రయం కోసం భూసేకరణ, ఇతర వ్యయాలకు సంబంధించి నిధులు మంజూరు చేస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో యుద్ధప్రాతిపదికన సర్వే జరుగుతోంది. విమానాశ్రయం ఏర్పాటు, పారిశ్రామికవేత్తల రాకతో స్థానికంగా పెట్టుబడులకు మరింత ఊతమివ్వనుంది. నరుకు రవాణాకు సంబంధించి కార్గో సౌకర్యంతో కొత్త కంపెనీల గోదాంల నిర్మాణం, స్టార్ హోటళ్లు, ఇతర వ్యాపారాలతోనూ స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.మెగా పారిశ్రామిక పార్క్?తో బహుళ ప్రయోజనాలు : భోరజ్ మండలంలో ఏర్పాటవ్వబోయే మెగా పారిశ్రామిక పార్క్?తో జిల్లా వాసులకు ఎన్నో ప్రయోజనాలు చేకూరనున్నాయి. వెనుకబడిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు భారీ పరిశ్రమలు తీసుకురానున్నట్లుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో భూసేకరణపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టారు. ఇప్పటికే ఎంపిక చేసిన భూమి వివరాలను ప్రకటించారు. రాయితీలతో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఈ స్థలాలతో స్థానికులు పారిశ్రామికవేత్తలుగా నిరుద్యోగులకు ఇది ఉపాధి కల్పించనుంది.ఇండస్ట్రియల్ కారిడార్ లక్ష్యం – 10 వేల ఎకరాలు(ప్రస్తుతం ఎంపికచేసింది – 2062 ఎకరాలుఅదనంగా గుర్తించింది – 1300 ఎకరాలు)కల సాకారం దిశగా అడుగులు : ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుంచి హైదరాబాద్ నగరానికి నేరుగా రైలు నడపాలని జిల్లా వాసుల చిరకాల వాంఛ. ప్రస్తుతం మహారాష్ట్ర మీదుగా తిరిగి వెళ్లాల్సి వస్తుండటంతో వ్యయప్రయాసలకు గురవుతున్నారు. ఆదిలాబాద్ నుంచి నిర్మల్ మీదుగా ఆర్మూర్ వరకు లైన్ నిర్మించినట్లయితే అక్కడి నుంచి నిజామాబాద్?కు చేరుకోవచ్చు. ఆర్మూర్ లైన్ కోసం సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) సిద్ధమవడంతో భరోసా ఏర్పడింది. ఇటీవల జిల్లా ప్రజాప్రతినిధులతో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చర్చించడం ప్రాజెక్టు వేగం మరింత పుంజుకోనుందనే ఆశలు రేకెత్తిస్తున్నాయి.

## కొండాపూర్ ప్రభుత్వ హాస్పిటల్ లో ఏడు రోజులుగా కరెంట్ లేక రోగులకు తీవ్ర ఇబ్బందులు


- టార్చ్ లైట్ల వెలుతురులో గర్భిణీలు ప్రసవాలు..
- త్రాగు నీటి సదుపాయం లేక రోగుల ఇబ్బందులు
- శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ తీవ్ర ఆందోళన..




**శేర్లింగంపల్లి,ఆగస్టు 14 (పీపుల్స్ న్యూస్) :** రంగారెడ్డి జిల్లా పరిధిలోని కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల లేమిపై భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులు ఎదుర్కొంటున్న కష్టాలపై వారు తీవ్రస్థాయిలో స్పందించారు. శుక్రవారం వారు కొండాపూర్ జిల్లా ఆసుపత్రిని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండాపూర్ ఆసుపత్రికి నిత్యం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వందలాది మంది నిరుపేద, మధ్యతరగతి రోగులు వైద్యం కోసం వస్తుంటారని, కానీ ఇక్కడ ఏడు రోజులుగా కరెంట్ సౌకర్యం లేదని,టార్చ్ లైట్ వెలుతురులో ప్రసవాలు చేస్తున్నారన్నారు. కనీసం పేపర్లు లేక గర్భిణీల చేతుల మీద బీపీ,షుగర్ లు రాస్తున్నారు,లిఫ్ట్ సౌకర్యం లేక 3 అంతస్తులు ఎక్కి బాలింతలు ఇబ్బంది పడుతున్నారు త్రాగు నీరు వసతులు లేక రోగులు ఇబ్బంది పడుతున్నారన్నారు. తక్షణమే ఆసుపత్రిలో మౌలిక వసతులను మెరుగుపరిచి, పేద ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలే: బొబ్బా నవతా రెడ్డి బీఆర్ఎస్ నాయకురాలు,మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ బొబ్బా నవతా రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రి నిర్వహణ, ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక ఎం.ఏల్.ఏ కు ఏడు రోజులుగా కరెంట్ లేదు అన్న విషయం తెలియదా అని,ఎం.ఎల్. ఏ కి పేద ప్రజలంటే ఇంత నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు.ఎం.ఎల్. ఏ తక్షణమే స్పందించి, ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయికి దీటుగా వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి. రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదు. సమస్యలు పరిష్కరించని పక్షంలో బీఆర్ఎస్ పక్షాన రోగుల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ఆందోళన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి,మరబోయిన రవి యాదవ్,మిద్దెల మల్ల రెడ్డి,అల్లఉద్దీన్ పటేల్,మమత,పొట్ల నరేందర్ యాదవ్,విజయ్ కుమార్ రెడ్డి,మొదలగు నాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## గోల్కొండ కోట వద్ద ట్రాఫిక్ ఆంక్షలు, పార్కింగ్ స్థలాల కేటాయింపు

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 14 (పీపుల్స్ న్యూస్) :** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 15న (శనివారం) గోల్కొండ కోటలోని రాణీ మహల్ లాన్స్‌లో జరిగే వేడుకల కోసం హైదరాబాద్ నగర ట్రాఫిక్ పోలీసులు విస్తృత ఏర్పాట్లు చేశారు. శనివారం ఉదయం 10.00 గంటలకు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో, ఉదయం 06.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు గోల్కొండ కోట పరిసర ప్రాంతాల్లో పలు ట్రాఫిక్ ఆంక్షలు ,, మళ్లింపులు అమలులో ఉంటాయని నగర ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ డి. జోయల్ డేవిస్ వెల్లడించారు. రామదేవ్‌గూడ నుండి గోల్కొండ కోట వైపు వెళ్లే రహదారిని ఉదయం 06.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు సాధారణ వాహనాల కోసం పూర్తిగా మూసివేస్తారని తెలిపారు. 'ఎ' (గోల్డ్), 'ఎ' (క్రీమ్), 'బి' (బ్లూ) కార్ పాస్‌లు కలిగిన ఆహ్వానితులు ఉదయం 06.00 నుండి 11.00 గంటల వరకు రామదేవ్‌గూడ మార్గం ద్వారా కోట వద్దకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. సికింద్రాబాద్, బంజారాహిల్స్, మాసబ్ ట్యాంక్, మెహదీపట్నం వైపు నుండి వచ్చే వాహనాలు రేతిబౌలి, నానల్ నగర్ జంక్షన్, బాలికా భవన్, లంగర్ హౌస్ ఫ్లైఓవర్, టిప్పు ఖాన్ బ్రిడ్జ్, రామదేవ్‌గూడ జంక్షన్ వద్ద కుడి మలుపు తీసుకుని మక్కై దర్వాజా ద్వారా గోల్కొండ కోట గేట్ వద్దకు చేరుకోవాలన్నారు. 'ఎ (గోల్డ్) కోట ప్రధాన గేట్ ఎదురుగా ఉన్న ఫతే దర్వాజా రోడ్డులో వాహనాలు పార్క్ చేయాలన్నారు. ప్రధాన గేట్‌కు 50 మీటర్ల దూరంలో ఉన్న గోల్కొండ బస్ స్టాప్ వద్ద పార్కింగ్ చేయాలన్నారు. సెవెన్ టూంబ్స్, బంజారా దర్వాజా వైపు నుండి వచ్చే వాహనాలు ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఎడమ మలుపు తీసుకుని ఒవైసీ గ్రౌండ్‌కు చేరుకోవాలి. లంగర్ హౌస్ ఫ్లైఓవర్ వైపు నుండి వచ్చే వారు ఫతే దర్వాజా, బడా బజార్ వద్ద కుడి మలుపు తీసుకుని జీహెచ్ఎంసీ ఐలాండ్ మీదుగా వెళ్లి ఒవైసీ / జీహెచ్ఎంసీ ప్లే గ్రౌండ్లో వాహనాలు పార్కింగ్ చేయాలన్నారు. షేక్‌పేట్ నాలా, టోలిచౌకి, సెవెన్ టూంబ్స్, బంజారా దర్వాజా మీదుగా గోల్కొండ ఏరియా ఆసుపత్రికి చేరుకుని, ఆసుపత్రి ప్రాంగణంలోనే వాహనాలు పార్క్ చేయాలన్నారు. లంగర్ హౌస్ ఫ్లైఓవర్ కింద యు-టర్న్ తీసుకుని, ఫతే దర్వాజా వైపు వెళ్లే తవక్కల్ డైవర్షన్ పాయింట్ వద్ద ఉన్న ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో పార్కింగ్ చేయాలి. షేక్‌పేట్, టోలిచౌకి వైపు నుండి వచ్చే సాధారణ ప్రజలు సెవెన్ టూంబ్స్, డెక్కన్ పార్క్, లేదా గోల్కొండ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఫుట్‌బాల్ గ్రౌండ్లో వాహనాలు పార్క్ చేయవచ్చునని తెలిపారు. కార్యక్రమం ముగిసిన అనంతరం ఎ (గోల్డ్), ఎ (క్రీమ్), బి (బ్లూ) వాహనాలు మక్కై దర్వాజా, రామదేవ్‌గూడ, లంగర్ హౌస్ మీదుగా నిష్క్రమించాలన్నారు. సీ (గ్రీన్) వాహనాలు బడా బజార్, ఫతే దర్వాజా లేదా బంజారా దర్వాజా, సెవెన్ టూంబ్స్ మీదుగా వెళ్లాలన్నారు. డి (రెడ్) వాహనాలు బంజారా దర్వాజా, సెవెన్ టూంబ్స్ మీదుగా వెళ్లాలన్నారు. ఈ (సాధారణ ప్రజలు) తమ తమ పార్కింగ్ స్థలాల నుండే తిరుగు ప్రయాణం కావాలన్నారు. వేడుకలు ముగిసిన అనంతరం వాహనాల రాకపోకలు సులభతరం చేయడానికి, సెవెన్ టూంబ్స్ నుండి గోల్కొండ వైపు వచ్చే సాధారణ ప్రజలను గోల్ఫ్ క్లబ్, జమాలిఖానవవిజిల/జమాలి దర్వాజా వద్ద మళ్లిస్తారు. అలాగే లంగర్ హౌస్ నుండి వచ్చే వారిని బడా బజార్ జంక్షన్ వద్ద +ఎవీజ ఐలాండ్ వైపు మళ్లిస్తారని తెలిపారు. కార్ పాస్‌లకు ఆహ్వానితులందరూ తమ వాహనాల విండ్ స్క్రీన్ ఎడమ వైపున కార్ పాస్‌లను స్పష్టంగా కనిపించేలా అంటించాలన్నారు.నో పార్కింగ్ గోల్కొండ కోటకు వెళ్లే ప్రధాన రహదారులపై స్థానికులు , వాహనదారులు తమ వాహనాలను పార్కింగ్ చేయకూడదన్నారు. సహకారం ప్రయాణికులు మరియు వాహనదారులు పోలీసులు సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించి, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రత్యక్ష ట్రాఫిక్ అప్‌డేట్ల కోసం హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ అధికారిక ఫేస్‌బుక్ పేజీ ([face-book.com/HYDTP](https://facebook.com/HYDTP)) లేదా ఎక్స్ (ట్విట్టర్) ఖాతా (ఎన్‌ఖ్రా) ను చూడగలరు. ప్రయాణంలో అత్యవసర సహాయం కోసం ట్రాఫిక్ హెల్ప్‌లైన్ నంబర్ 9010203626 ను సంప్రదించవచ్చునని తెలిపారు.




## భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

**రామగుండం ఎన్టీపీసీ,ఆగస్టు 14 (పీపుల్స్ న్యూస్)** రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టులో ఎంహెచ్‌పీ వర్క్‌షాప్‌ను శుక్రవారం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్అండ్‌టీ) చందన్ కుమార్ సమంతా ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం చందన్ కుమార్ సమంతా మాట్లాడుతూ, పని ప్రదేశంలో పాటు వ్యక్తిగత జీవితంలోనూ అత్యున్నత భద్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. నిర్వహణ పనులు చేపట్టే సమయంలో ప్రతి ఉద్యోగి అప్రమత్తంగా ఉంటూ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. వర్క్‌షాప్‌లో గేర్‌బాక్స్‌లు, ఫ్లూయిడ్ కప్లింగ్ యూనిట్లు, పుల్లీలు తదితర కీలక కన్వేయర్ భాగాల ఓవర్‌హాలింగ్, మరమ్మతులు, నిర్వహణ చేపట్టేందుకు అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా అంతర్గత నిర్వహణ సామర్థ్యాలు మరింత బలోపేతం కావడంతో పాటు పరికరాల విశ్వసనీయత, అందుబాటు పెరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా విధుల్లో భద్రత పట్ల అత్యుత్తమ చైతన్యం ప్రదర్శించిన కార్మికులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. సురక్షితమైన పని విధానాలను ఇతర ఉద్యోగులు కూడా అనుసరించేలా ఈ కార్యక్రమం ప్రోత్సాహాన్ని అందించిందని.ఎంహెచ్‌పీ నిర్వహణ మౌలిక వసతుల బలోపేతంతో పాటు భద్రతా సంస్కృతిని మరింత పటిష్టం చేయడంలో ఈ వర్క్‌షాప్ ప్రారంభం కీలక ముందడుగుగా నిలిచింది.ఈ కార్యక్రమంలో సీజీఎం (ఓఅండ్‌ఎం) మకుల్ రాయ్, జీఎం (ఓపీఎన్ ఒ ఎఫ్ఎం) నవీన్ గుప్తా, జీఎం (మెయింటెనెన్స్ ఒ అడ్మినిస్ట్రేషన్) అవిజిత్ దత్తా, జీఎం (ప్రాజెక్ట్) బినోయ్ జోస్, హెచ్ఓహెచ్ఆర్ సాగర్ రంజన్ సాహూ, ఏజీఎం (ఎఫ్ఎం) వి. వెంకట రమేష్‌తో పాటు పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



# సర్వే నంబర్ 329
# ప్రభుత్వ భూమే..!

- ఓ గది కూల్చారు.. మాజీ కార్పొరేటర్ భవనాన్ని ఎందుకు వదిలేశారు..?
- సర్వే నంబర్ 329 అక్రమ నిర్మాణం కూల్చివేత..!
- సేత్వార్ లో ప్రభుత్వ భూమిగా రికార్డు.








**కుత్బుల్లాపూర్ : ఆగస్టు 14 (పీపుల్స్ న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజుల రామారం మహదేవపురం ప్రాంతంలోని సర్వే నంబర్ 329 భూమిపై మరోసారి చర్చ మొదలైంది. ఈ భూమి ప్రభుత్వానికి చెందినదిగా రెవెన్యూ రికార్డుల్లో, ముఖ్యంగా సేత్వార్‌లో నమోదై ఉన్నప్పటికీ కొందరు మాత్రం దానిని ప్రవేట్ భూమిగా చిత్రీకరించుకొని నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వం స్పష్టంగా ప్రభుత్వ భూముల జోలికి పోవద్దని చెబుతున్నప్పటికీ కొందరు డబ్బు సంపాదన లక్ష్యంగా ప్రభుత్వ సర్వే నంబర్లకు" బై నంబర్లు " వేసి ఏకంగా రిజిస్ట్రేషన్లు చేయించుకుని గదులను నిర్మిస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపడితే అధికారులు వాటిని తొలగించడం సహజమేనని స్థానికులు పేర్కొంటున్నారు. "ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే అక్రమ నిర్మాణాలను కూల్చకుండా ఎలా ఉంటారు?" అంటూ వారు ప్రశ్నిస్తున్నారు.

**గతంలోనే స్పష్టమైన ఆదేశాలు?**
సర్వే నంబర్ 329కు సంబంధించి ఎలాంటి నిర్మాణ అనుమతులు ఇవ్వకూడదని రెవెన్యూ శాఖ వివిధ శాఖలకు ఉత్తరాలు రాసింది. విద్యుత్ మీటర్లు, నిర్మాణ అనుమతులు, నల్ల కనెక్షన్ వంటివి మంజూరు చేయకూడదని సంబంధిత అధికారులకు సూచనలు ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ కనెక్షన్లు ఎలా మంజూరయ్యాయన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ప్రభుత్వ భూమి అని తెలిసినప్పటికీ విద్యుత్ మీటర్లు మంజూరు కావడం వెనుక ఎవరి పాత్ర ఉందనే అంశంపై సమగ్ర విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు. కాసుల కోసం నిబంధనలను పక్కన పెట్టారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గాజులరామారం సర్వే నంబర్ 329లో ప్రభుత్వ భూముల ఆక్రమణలకు సంబంధించి గతంలోనూ వార్తలు వెలువడ్డాయి. 329లో ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకున్నట్లు పలు నివేదికలు పేర్కొన్నాయి. ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ గదిని రెవెన్యూ అధికారులు కూల్చివేసినట్లు కూడా నివేదికలు ఉన్నాయి. తాజాగా ఓ మాజీ కార్పొరేటర్ ఓ నాలుగు అంతస్తులు అక్రమ నిర్మాణాన్ని ఎదేచ్ఛగా కొనసాగిస్తుంటే... దానిని మాత్రం అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సర్వేనెంబర్ 329 కూల్చివేతలో జరగగా దీనికి కొద్ది దూరంలో మాజీ కార్పొరేటర్ నిర్మాణం చేపడుతున్న బిల్డింగ్ దర్శనమిస్తుంది. కానీ రాజకీయ అండదండలు, అధికారుల అండదండలు ఉండటంతో మాజీ కార్పొరేటర్ నాలుగు అంతస్తుల అక్రమ నిర్మాణాన్ని కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మాజీ కార్పొరేటర్ అధికారులకు పెద్ద మొత్తంలో ముడుపులు అందజేయడంతోనే ప్రభుత్వ స్థలంలో పకడ్బందీగా నిర్మాణాలు కొనసాగిస్తున్నట్లు స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. 329 సర్వేనెంబర్ పాత రికార్డ్స్ సేత్వార్ లో ఇప్పటికి కూడా ప్రభుత్వ స్థలంగా రికార్డ్స్ లో ఉంది. కానీ కొందరు అండ బలంతో ప్రభుత్వాన్ని సైతం ముచ్చెమటలు పట్టిస్తున్నట్లు తెలుస్తోంది. 329లో అక్రమ నిర్మాణమని ఓ గదిని కూలగొట్టిన అధికారులకు ఇదే సర్వే నంబర్లలో ఉండే మాజీ కార్పొరేటర్ నిర్మాణం చేస్తున్న భవనంపై ఎందుకు దృష్టి సారించలేకపోతున్నారని స్థానికులు మండిపడుతున్నారు.సర్వే నంబర్ 329 భూమిపై పూర్తి స్థాయి రెవెన్యూ సర్వే నిర్వహించి, రికార్డులను బహిర్గతం చేసి, అక్రమ ఆక్రమణలు ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## సుబ్రహ్మణ్య స్వామికి ప్రీతికరమైన రోజు 'ఆడికృత్తిక'- ఈ పూజ చేస్తే కుజ, నాగ దోషాలు తొలగుతాయట!



జ్యోతిష్య శాస్త్రం ప్రకారం కుజ దోషం, నాగదోషం కారణంగా వివాహ సంబంధిత సమస్యలు, సంతానం కలగక పోవడం, జీవితంలో ఎదుగుదల లేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. పురాణాల ప్రకారం కుజ గ్రహానికి అధిపతి సుబ్రహ్మణ్యుడు. ఈ స్వామిని పూజిస్తే ఎలాంటి దోషాలైనా తొలగుతాయని విశ్వాసం. సుబ్రహ్మణ్యుని ఆరాధనకు ప్రతి మంగళవారం శ్రేష్ఠమైనది. అలాగే చవితి తిథి, ఆషాఢ మాసంలో వచ్చే కృత్తికా నక్షత్రం రోజు, మార్గశిర మాసంలో వచ్చే సుబ్రహ్మణ్య షష్ఠి మరింత ప్రత్యేకం. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యుని ఆరాధనకు విశిష్టమైన ఆడికృత్తిక గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

**ఆడికృత్తిక అంటే?**

స్కంద పురాణం ప్రకారం సుబ్రహ్మణ్యుని జన్మ నక్షత్రం కృత్తికా నక్షత్రం. ప్రతి మాసంలో కృత్తికా నక్షత్రం వచ్చినప్పటికీ ఆషాఢ మాసంలో వచ్చే కృత్తికా నక్షత్రం మరింత ప్రత్యేకం. ద్రవిడ సంప్రదాయం ప్రకారం తమిళులకు ఆషాఢ మాసం అత్యంత పవిత్రమైనది. ఈ మాసంలో వచ్చే కృత్తికా నక్షత్రాన్ని ఆడికృత్తిక అంటారు. 'ఆడి' అంటే తమిళంలో ఆషాఢం అని అర్థం. ఆడికృత్తిక అంటే సుబ్రహ్మణ్య స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన ఆషాఢ మాసంలో వచ్చే పండుగ. ముఖ్యంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లలో ఈ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఆషాఢ మాసంలో వచ్చే ఈ నక్షత్రం రోజు స్వామిని పూజిస్తే విశేష ఫలితాలు ఉంటాయని శాస్త్రం చెబుతోంది. ఆడికృత్తిక గురించి మరిన్ని విశేషాలు తెలుసుకుందాం.

**ఆడికృత్తిక ఎప్పుడు?**

తెలుగు పంచాంగం ప్రకారం ఆగస్టు 7, శుక్రవారం ఆషాఢ మాసంలో వచ్చే కృత్తిక నక్షత్రం సందర్భంగా ఈ రోజునే ఆడికృత్తిక పర్వదినాన్ని జరుపుకోవాలని పంచాంగ కర్తలు సూచిస్తున్నారు.

**ఆడికృత్తిక విశిష్టత**

వివాహం ఆలస్యం అవుతున్న వారు, సంతానం లేనివారు, జీవితంలో స్థిరత్వం లేక కష్టాలు ఎదుర్కొంటున్న వారు ఆడికృత్తిక రోజున ఉపవాసం ఉండి సుబ్రహ్మణ్యుడిని పూజిస్తే శుభ ఫలితాలు కలుగుతాయని భక్తుల నమ్మకం.

**ఆరుపడై వీడులలో ప్రత్యేక పూజలు**

తమిళనాడులోని సుప్రసిద్ధ సుబ్రహ్మణ్యస్వామి ఆలయాలైన ఆరుపడై వీడు పళని, తిరుత్తణి, స్వామిమలై, తిరుచెందూర్, పాజమలై, తిరుప్పరంకుండ్రం మొదలైన ఆరు సుబ్రహ్మణ్య క్షేత్రాలు సుబ్రహ్మణ్య స్వామి నివసించే 6 ఇళ్లుగా చెబుతారు. తమిళంలో 'వీడు' అంటే ఇల్లు అని అర్థం. ఈ ఆరు సుబ్రహ్మణ్య క్షేత్రాలలో ఆడికృత్తిక పండుగను ఘనంగా నిర్వహిస్తారు.

**ఆడికృత్తిక పూజ విధానం**

ఆడికృత్తిక పర్వదినం రోజు సంతానం కోరుకునే వారు నియమ నిష్టలతో ఉపవాసం ఉండాలి. సూర్యోదయానికి ముందే నిద్ర లేచి శుచియై ముందుగా పూజామందిరాన్ని శుభ్రం చేసుకొని వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి పటాన్ని గంధం కుంకుమలతో అలంకరించాలి. అలాగే వినాయకుడు, శివపార్వతుల చిత్రపటాలను కూడా ప్రతిష్ఠించుకోవాలి. సుబ్రహ్మణ్యుని ఎరుపు రంగు పూలతో పూజించాలి. ఎర్ర చందనం సమర్పించాలి.

**పిండి దీపాలు**

ముందురోజు రాత్రే బియ్యాన్ని నీటిలో నానబెట్టి ఉంచుకోవాలి. పండుగ రోజు ఉదయాన ఈ బియ్యాన్ని ఇంట్లోనే పిండిగా తయారుచేసి అందులో బెల్లం, ఆవు నెయ్యి కలిపి, ఆ మిశ్రమంతో 5, 9 లేదా 11 ప్రమిదలు తయారు చేసుకోవాలి. ఈ ప్రమిదల్లో ఆవునెయ్యి పోసి వత్తులు వేసి దీపారాధన చేయాలి. ఈ దీపాలను సుబ్రహ్మణ్యస్వామి ఎదుట ఉంచి అక్షింతలతో దీపపూజ చేయాలి.

**ఈ పారాయణాలు చేయాలి**

సుబ్రహ్మణ్య స్వామి అనుగ్రహం కోసం ఈ రోజు సుబ్రహ్మణ్య అష్టకం, సుబ్రహ్మణ్య భుజంగ స్తోత్రం, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి చరిత్ర విధిగా పారాయణ చేయాలి.

**ఈ నైవేద్యాలు సమర్పించాలి**

సుబ్రహ్మణ్యునికి నువ్వులు, బెల్లం, నెయ్యి కలిపి చేసిన చిమ్మిలి, పచ్చి పాలు, వడపప్పు, అరటి పండ్లు నివేదించాలి. చివరలో తాంబూలం సమర్పించి నమస్కరించుకోవాలి. ఈ విధంగా సాయంత్రం వరకు ఉపవాసం ఉండి సాయంత్రం నక్షత్ర దర్శనం చేసుకుని దైవ ప్రసాదంగా పిండి దీపము, చిమ్మిలి, వడపప్పు, అరటి పండ్లు స్వీకరించాలి. అనంతరం భోజనం చేసి ఉపవాసాన్ని విరమించవచ్చు.

**ఈ నియమాలు తప్పనిసరి**

ఆడికృత్తిక రోజు ఉల్లి వెల్లుల్లి తినరాదు. మద్య మాంసాలు ముట్టరాదు. ఆడికృత్తిక ముందు రోజు రాత్రి, పండుగ రోజు రాత్రి కూడా బ్రహ్మచర్యం పాటించాలి. ఇలా చేయడం వలన సుబ్రహ్మణ్య స్వామి వారి విశేష అనుగ్రహం కలుగుతుందని విశ్వాసం.

కావడి ఉత్సవాలు

ఆడికృత్తిక పర్వదినం రోజు సుబ్రహ్మణ్యస్వామి ఆలయాల్లో కావడి ఉత్సవం విశేషంగా జరుగుతుంది. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహం కోసం ఈ రోజు భక్తులు పాలు, పెరుగు, నీళ్లు వంటి పవిత్ర ద్రవ్యాలను కావళ్లలో నింపుకుని సుబ్రహ్మణ్య స్వామి ఆలయాలకు ఊరేగింపుగా వెళ్లి వాటిని సమర్పిస్తారు. అనంతరం ఈ పవిత్ర జలాలతో స్వామికి అభిషేకం నిర్వహిస్తారు. ఇలా కావడి మోయడం వలన సంతానలేమి సమస్యల నుంచి విముక్తి


## 'కళ్ల కింద డార్క్ సర్కిల్స్'- టమోటా, పుచ్చ, కీరదోస ఎలా పనిచేస్తాయంటే!




కంటి కింద డార్క్ సర్కిల్స్ కేవలం అందానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు. అది డీహైడ్రేషన్, నిద్రలేమి, ఒత్తిడి లేదా పోషకాహార లోపాలను సూచిస్తాయి. ఐ క్రీములు వీటిని తాత్కాలికంగానే దాచగలవు, కానీ అసలైన మార్పు లోపలి నుంచే రావాలంటున్నారు నిపుణులు. కంటి కింద చర్మం చాలా సున్నితంగా ఉండటం వల్ల అలసట ఇక్కడే త్వరగా తెలుస్తుందని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో నీరు తగ్గినప్పుడు, అలాగే విటమిన్ ఎ, సి, ఇ, కె లోపించినప్పుడు రక్తప్రసరణ మందగించి ఆ భాగం నల్లగా మారుతుందని చెబుతున్నారు. దీనికి పరిష్కారంగా నీటి శాతం ఎక్కువగా, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఆహారం తీసుకోవాలట. ఇది రక్త ప్రసరణను మెరుగుపరిచి, కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఫలితంగా, కంటి కింద వాపు తగ్గి, చర్మం సహజంగానే ప్రకాశవంతంగా మారుతుంది. టమోటా : టమోటాలలో లైకోపీన్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తప్రసరణను మెరుగుపరచడానికి, ఫ్రీ రాడికల్స్, యూవీ కిరణాల వల్ల చర్మానికి జరిగి నష్టం నుంచి రక్షించడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. కంటి కింద ఉంటే భాగం చాలా సున్నితంగా ఉంటుందట. అక్కడ రక్తప్రసరణ మందగించినప్పుడు ఆ ప్రాంతం నల్లగా కనిపిస్తుంది. అయితే, టమోటాకు ఎరుపు రంగును ఇచ్చే లైకోపీన్ ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి చర్మకణాలను రక్షించి, రక్త నిలుపుదలను నిరోధించడం ద్వారా కంటి కింద భాగాన్ని మరింత ప్రకాశవంతంగా మారుస్తుంది. కీరదోసకాయ : ఇది కేవలం కళ్లపై పెట్టుకుని చల్లదనాన్ని పొందేందుకు మాత్రమే కాదు. దీనిని క్రమం తప్పకుండా తినడం వల్ల చర్మానికి లోపలి నుంచి కూడా మేలు జరుగుతుందట. కీర దోసకాయలో 95 శాతం కంటే ఎక్కువ నీటి శాతాన్ని కలిగి ఉండే కీరదోసకాయలు శరీరానికి అవసరమైన హైడ్రేషన్?ను అందిస్తాయి. ఇవి కంటి కింద ఉండే సున్నితమైన చర్మం తేమను కోల్పోకుండా కాపాడతాయి. అంతేకాదు, కీరదోసకాయలో విటమిన్ ఎ, సి, కెలు పుష్కలంగా ఉన్నాయి.

ఇవన్నీ రక్తనాళాల ఆరోగ్యానికి తోడ్పడతాయి. అలాగే, ఇవి సూక్ష్మ రక్తనాళాలను బలోపేతం చేస్తూ, కళ్ల వాపును, నలుపుదనాన్ని తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు. పుచ్చకాయ : పుచ్చకాయలో దాదాపు 92% నీరు ఉంటుంది. ఇది శరీరానికి అవసరమైన హైడ్రేషన్‌ను అందించడానికి ఎంతో ఉత్తమమైనది. కంటి కింద నల్లటి వలయాలు, వాపును తగ్గించడానికి సరైన హైడ్రేషన్ అనేది అత్యంత ప్రభావవంతమైన మార్గం. ఇందులో బీటా-కెరోటిన్, విటమిన్ సి, లైకోపీన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవన్నీ చర్మం స్థితిస్థాపకతనుమెరుగుపరచడానికి, చర్మ కణాల పునరుద్ధరణకు తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఉదయం పూట లేదా వ్యాయామం చేసిన తర్వాత ఒక గిన్నెడు పుచ్చకాయ ముక్కలను తీసుకోవడం వల్ల శరీరానికి మంచి తేమ అందుతుంది. ఇది చర్మం లోపలి నుంచి తాజాగా మారేలా చేస్తుందంటున్నారు. జుట్టు విపరీతంగా రాలుతోందా? - 'హెయిర్ ట్రిమ్' చేస్తే ప్రయోజనం ఉంటుందా? విటమిన్ ఇ పుష్కలంగా ఉండే ఆహారాలు : విటమిన్ ఇ అనేది చర్మ కణాలను ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి రక్షించడంలో పేరుగాంచిన ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. ఇది ఫ్రీ రాడికల్స్‌ను అరికడుతుంది. కొల్లాజెన్ విచ్ఛిన్నం కాకుండా నిరోధిస్తుంది. కంటి కింద ఉండే సున్నితమైన చర్మం స్థితిస్థాపకతను కాపాడుతుంది. విటమిన్ ఇ ఎక్కువగా ఉండే ఆహారాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కంటి కింద నల్లటి వలయాలు తగ్గుతాయంటున్నారు నిపుణులు. అలాగే సన్నని గీతలు, వృద్ధాప్య ముందస్తు సంకేతాలు తగ్గుముఖం పడతాయని చెబుతున్నారు. అందుకే, బాదం, సన్?ఫ్లవర్ సీడ్స్, పాలకూర, వేరశనగలు, బ్రోకోలి లాంటివి ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఆకుకూరలు : పాలకూర, కేల్ వంటి ఆకుకూరలలో విటమిన్ 'కె' పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తనాళాలను బలోపేతం చేస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. కంటి కింద రక్త ప్రసరణ సరిగా జరగనప్పుడు రక్తం ఒకచోట పేరుకుపోతుంది. దీనివల్ల నల్లటి వలయాలు మరింత స్పష్టంగా కనిపిస్తాయి. శరీరంలో విటమిన్ 'కె' వినియోగాన్ని పెంచడం వల్ల చర్మం రంగు మారడం, కళ్లు వాపు తగ్గుతాయంటున్నారు నిపుణులు. మెరుగైన ఫలితాల కోసం పాలకూరను సూప్‌లు, కూరలు లేదా స్మూతీస్‌లో క్రమం తప్పకుండా చేర్చుకోవాలని సూచిస్తున్నారు. నారింజ పండ్లు : నారింజ పండ్లలో విటమిన్ 'సి', విటమిన్ 'ఎ' పుష్కలంగా ఉంటాయి. ఇవి కొల్లాజెన్ ఉత్పత్తికి చాలా అవసరం. కంటి కింద చర్మం పల్చబడకుండా నిరోధించడానికి, చర్మం దృఢత్వాన్ని కాపాడటానికి కొల్లాజెన్ సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. విటమిన్ 'సి' పిగ్మెంటేషన్ తగ్గించడంలో కూడా

## పిక్సెల్ వాచ్ 5, పిక్సెల్ ట్యాగ్ లాంఛ్- బడ్స్ ప్రో 2లో కొత్తగా 'ఆలివ్ గ్రీన్' కలర్ ఆప్షన్



గూగుల్ "పిక్సెల్ 11" సిరీస్ స్మార్ట్?ఫోన్లతో పాటు "పిక్సెల్ వాచ్ 5", తన తొలి బ్లూటూత్ ట్రాకర్ "పిక్సెల్ ట్యాగ్"ను అధికారికంగా విడుదల చేసింది. న్యూయార్క్ నగరంలో జరిగిన "మేడ్? బై గూగుల్ 2026" కార్యక్రమంలో ఈ పరికరాలను ఆవిష్కరించారు. అలాగే, ఈ టెక్ దిగ్గజం ఇప్పటికే ఉన్న "పిక్సెల్ బడ్స్ ప్రో 2", "పిక్సెల్ బడ్స్ 2ఖ" కోసం సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లను ప్రవేశపెట్టింది. అదనంగా, "పిక్సెల్ బడ్స్ ప్రో 2" కోసం కొత్త ఆలివ్ గ్రీన్ కలర్ ఆప్షన్?ను కూడా ప్రవేశపెట్టింది. పిక్సెల్ వాచ్ 5 కీలక ఫీచర్లు, స్పెసిఫికేషన్లు: పిక్సెల్ వాచ్ 5లో 3,000 నిట్స్ వరకు పీక్ బ్రైట్?నెస్? గల ూామీూజుణ డిస్‌ప్లే, స్నాప్‌డ్రాగన్ ఔ5 జెన్ 2 యాక్సిలరేటెడ్ చిప్‌సెట్, మరింత లోతైన జెమిని ఇంటిగ్రేషన్, సింగిల్ ఛార్జ్‌పై 40 గంటల వరకు బ్యాటరీ లైఫ్ లభిస్తుంది. డిస్?ప్లే: ఇది రెండు డిస్?ప్లే పరిమాణాలలో లభిస్తుంది. అవి:పాలిష్డ్ సిల్వర్ అల్యూమినియం కేస్ / ఫాగ్ యాక్టివ్ బ్యాండ్షాంపైన్ గోల్డ్ అల్యూమినియం కేస్ / కాన్యన్ యాక్టివ్ బ్యాండ్‌సాటిన్ పైరైట్ అల్యూమినియం కేస్ / ఆలివ్ యాక్టివ్ బ్యాండ్ మ్యాట్ బ్లాక్ అల్యూమినియం కేస్ / అబ్సిడియన్ యాక్టివ్ బ్యాండ్ఇక 45ఎఎ మోడల్ ధర రూ. 45,900. దీన్ని మూడు



కలర్ వేరియంట్ల?లో తీసుకొచ్చారు. పాలిష్డ్ సిల్వర్ అల్యూమినియం కేస్ / ఫాగ్ యాక్టివ్ బ్యాండ్‌సాటిన్ పైరైట్ అల్యూమినియం కేస్ / ఆలివ్ యాక్టివ్ బ్యాండ్‌మ్యాట్ బ్లాక్ అల్యూమినియం కేస్ / అబ్సిడియన్ యాక్టివ్ బ్యాండ్‌అంతర్జాతీయ మార్కెట్‌లో, పిక్సెల్ వాచ్ 5 'స్టీఫెన్ కర్రీ స్పెషల్ ఎడిషన్' (\ూవజూష్త్రవఅ జబతీతీఎ ూజూవఎఱఖశ్రీ జునఱఅశీఅ)లో కూడా అందుబాటులో ఉంది. దీనికి 'పెర్ఫార్మెన్స్ లూప్ బ్యాండ్' ఉంటుంది. దీని ధర ఖూణ 579 (సుమారు రూ. 55,000). పిక్సెల్ ట్యాగ్ వివరాలు: పిక్సెల్ ట్యాగ్ విషయానికొస్తే, ఒక యూనిట్ ప్యాక్ ధర రూ. 3,799 కాగా, నాలుగు యూనిట్ల ప్యాక్ ధర రూ. 12,900. ఇది కేవలం 'ఫాగ్' (ఖీశీస్త్ర) రంగులో మాత్రమే లభిస్తుంది. సేల్ వివరాలు: పిక్సెల్ వాచ్ 5, పిక్సెల్ ట్యాగ్ ప్రీ-ఆర్డర్లు ఇప్పటికే +శీశీస్త్రశ్రీవ \ూశీతీవ ద్వారా ప్రారంభమయ్యాయి. వీటిలో స్మార్ట్?వాచ్ సేల్స్ ఆగస్టు 20 నుంచి కొనుగోలుకు అందుబాటులోకి రానుండగా, బ్లూటూత్ ట్రాకర్ మాత్రం నవంబర్ 2026లో అమ్మకానికి రానుంది.

## ఒత్తిడి వల్ల శరీరం విశ్రాంతి కోల్పోతుందా? - నాడీ వ్యవస్థను ప్రశాంతపరిచే మార్గాలు ఇవేనట!



ఒత్తిడి తీవ్రమైతే నాడీ వ్యవస్థ అతిగా స్పందిస్తుంది. దీంతో మనసు ఉద్రిక్తంగా మారుతుంది. శరీరం విశ్రాంతిని కోల్పోతుంది. ఈ క్రమంలో నాడుల స్పందనను నెమ్మదింపజేయడానికి ఎన్నో పరిష్కారాలు ఉన్నాయంటున్నారు నిపుణులు.

ఆలోచనల నుంచి వర్తమానంలోకి : ఒత్తిడి, ఆందోళన తరచూ శరీరంలో మొదలవుతుంది కానీ, మనసులో కాదు. ఇది నాడీ వ్యవస్థను శాంతపరచడం ద్వారా జరుగుతుంది. కాబట్టి, మన ఆలోచనల్ని దానిపై మళ్లించడం, శ్వాసను గమనించాలి. అలాగే, నేలపై మన పాదాలను అనుభూతి చెందడం, చుట్టూ ఉన్న పరిసరాలపై శ్రద్ధ పెట్టాలి. ఇది మిమ్మల్ని ఆలోచనల నుంచి బయటకు తీసుకువచ్చి, వర్తమానంలోకి తీసుకురావడానికి సహాయపడుతాయని నిపుణులు చెబుతున్నారు. తద్వారా, ఒత్తిడి తగ్గుతుందంటున్నారు. మానసిక స్థితిని అర్థం చేసుకోవడం : నాడీ వ్యవస్థ ఎప్పుడు ఉత్తేజితమవుతుందో మొట్టమొదట గుర్తించాలి. 'ఇప్పుడు నా శరీరంలో ఏం జరుగుతోంది? నేను కోపంగా, అశాంతితో లేదా ఆందోళనగా ఉన్నానా? అని మనల్ని మనం ఆత్మావలోకనం చేసుకోవాలి. ఇలా చేస్తే ప్రతిచర్య, ప్రతిస్పందన మధ్య ఓ విరామాన్ని సృష్టించి ఒత్తిడిని దూరం చేస్తుందంటున్నారు నిపుణులు

"ప్రెగ్నెన్సీ"లో నిద్ర పట్టడం లేదా? - ఇలా చేస్తే మంచిదట! వేగాన్ని తగ్గించుకోవడం : ఒత్తిడి, ఆందోళన అత్యవసరాన్ని సృష్టిస్తాయి. ప్రతి పని ముఖ్యమైనదిగా అనిపిస్తుందట. మన నాడీ వ్యవస్థ వేగానికి ప్రతిస్పందిస్తుంది. కాబట్టి, కదలికలు, మాటలు, శ్వాసను నెమ్మదిగా చేయడం ద్వారా మనం సురక్షితంగా ఉన్నామని శరీరానికి సంకేతం పంపొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. మనం తరచూ ఒత్తిడి, ఆందోళనకు గురైనట్లు లేదా విశ్రాంతి లేనట్లుగా కనిపిస్తే, ఈ స్థితిలో ఎక్కువ సేపు గడిపామని దానర్థం. ఇలాంటప్పుడు ఒత్తిడి, ఆందోళన ఎక్కడ మొదలైందో ఆలోచించాలి. నాడీవ్యవస్థ స్తంభించడానికి కారణాలను తెలుసుకోవాలి. నాడీవ్యవస్థను నియంత్రించుకోవాలి. అంటే, మన శరీరం ప్రశాంతంగా ఉండటానికి తగినంత సురక్షితంగా భావించేలా సహాయపడాలి. - ఒవెన్ ఓ కెన్, బ్రిటన్?కు చెందిన సుప్రసిద్ధ మనోవైద్య నిపుణుడు

అంతర్గత సంఘర్షణకు చెక్ : ఒత్తిడి భావనను ప్రతిఘఆలోచనల నుంచి వర్తమానంలోకి : ఒత్తిడి, టించడానికి బదులుగా దాన్ని అనుమతించాలట. మన భావాలతో పోరాడినప్పుడు మరో పొర ఉద్రిక్తతను జోడించినట్లు లెక్క. ఆందోళనకు అడ్డుపడకుండా ఉండే అది అంతర్గత సంఘర్షణను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. నాడీ వ్యవస్థ కుదుటపడటానికి సహాయపడుతుందని అంటున్నారు.

బ్రేక్ తీసుకోవడం : ఒత్తిడి వలయంను ముందుగానే నిలువరించాలట. మనం తీసుకునే చిన్న బ్రేక్ కూడా ఈ వలయం తీవ్రం కాకుండా ఆపగలదు. ఈ క్రమంలో ఒత్తిడి సంకేతాలను ఎంత ముందుగా గమనిస్తే, స్పందన అంత సువుతుందని నిపుణులు సూచిస్తున్నారు. రోజువారీ అలవాట్లలో మార్పులు : రోజులో సురక్షితమైన క్షణాలను సృష్టించుకోండి. మన నాడీవ్యవస్థ నిరంతరం సంకేతాల కోసం వెతుకుతూ ఉంటుంది. ఏ విధమైన ఆటంకాలు లేకుండా కొన్ని నిమిషాలు నిశ్శబ్దంగా కూర్చోవడం, కొద్దిసేపు నడవడం, నిరంతర సమాచార ప్రసారానికి దూరంగా ఉండటం క్రమం తప్పకుండా చేసినప్పుడు, చిన్న విరామాలు కూడా ఆందోళన నుంచి ఉపశమనానికి తోడ్పడతాయని నిపుణులు సలహా ఇస్తున్నారు.

ఒత్తిడిలో ఓ సాధారణ ధోరణ ఏమిటంటే, మనం అనుకున్న రీతిలో దాన్ని పరిష్కరించాలనుకోవడం. కానీ ఇది తరచుగా మరింత ఒత్తిడిని సృష్టించగలదని నిపుణులు చెబుతున్నారు. ఆందోళన అనేది మానవ సహజమని, దాన్ని పూర్తిగా తొలగించాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు.

శరీరం సహజ ప్రతిస్పందన : ముప్పును పసిఆలోచనల నుంచి వర్తమానంలోకి : ఒత్తిడి, గట్టినపుడు శరీరం సహజంగానే పోరాటమైనా చేస్తుంది లేదా పలాయన మార్గాన్ని ఎంచుకుంటుంది. ఆ సమయంలో వేగవంతమైన శ్వాస, కండరాలు బిగువుగా మారడం, గుండె వేగంగా కొట్టుకోవడం, అప్రమత్తం కావడం లాంటివి ఉండొచ్చంటున్నారు నిపుణులు. ఇవన్నీ మనల్ని మనం రక్షించుకోవడానికి ఉద్దేశించినవట. కానీ, మన నాడీ వ్యవస్థ వాస్తవ ప్రమాదానికి, ఆందోళనకరమైన ఆలోచనలకు మధ్య తేడాను ఎల్లప్పుడూ గుర్తించదు. కాబట్టి, రోజువారీ ఒత్తిడి కూడా పోరాటం లేదా పలాయనం ప్రతిస్పందనను ప్రేరేపించొచ్చుట. మనం పోరాటం లేదా పలాయన స్థితిలో చిక్కుకుపోయినట్లు భావిస్తే, దాని నుంచి బలవంతంగా బయటకు రావడం లక్ష్యం కాకూడదని నిపుణులు చెబుతున్నారు. దానికి బదులుగా, శరీరానికి సున్నితంగా భద్రతా సంకేతాలు ఇవ్వడంపై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఎన్టీపీసీ లో ఘనంగా 2కే ఫిట్‌నెస్ ర్యాలీ









**రామగుండం, ఆగస్టు 14 (పీపుల్స్ న్యూస్)**
స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం--మగువ సహకారంతో ట్రూ ఫిట్ జిమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫిట్ ఇండియా--హెల్త్ ఇండియా" 2కే ఫిట్‌నెస్ ర్యాలీ, మాస్ వర్కౌట్ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీపీసీ వద్ద ప్రారంభమైన 2కే ఫిట్‌నెస్ ర్యాలీ శాతవాహన పీజీ కాలేజ్ గ్రౌండ్ వరకు కొనసాగింది. జాతీయ జెండాలతో నిర్వహించిన ఈ ర్యాలీలో యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం పీజీ కాలేజ్ గ్రౌండ్‌లో మాస్ వర్కౌట్, ఆరోగ్యం--ఫిట్‌నెస్‌పై అవగాహన కార్యక్రమం, డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమాలను నిర్వహించారు. గోదావరి ఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి , ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ యువత చెడు మార్గాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన, క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండి క్రీడలు, వ్యాయామం వంటి ఆరోగ్యకరమైన కార్యకలాపాలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా యువత సైబర్ మోసాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం--మగువ అధ్యక్షురాలు ఆర్చనా--సంతోష్ రావు అంబటి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా దేశ బలానికి కూడా ఎంతో అవసరమని తెలిపారు. ఆరోగ్యవంతమైన పౌరులతోనే బలమైన దేశాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, "ఫిట్ ఇండియా--హెల్త్ ఇండియా" సందేశాన్ని ప్రతి కుటుంబానికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు సోమారపు లావణ్య, భవాని, స్వరూప, శశికళ, గాలి సునీత, వొల్లాల సురేష్, ఎర్ర కొమురన్న, మాచిడి మహేందర్ గౌడ్, కందుల సంధ్యారాణి, అబ్దుల్ షకీల్, శాతవాహన పీజీ కాలేజ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ముఖ్య అతిథులు, లయన్స్ క్లబ్ సభ్యులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, యువత, ప్రజలకు లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం--మగువ, ట్రూ ఫిట్ జిమ్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# బోయిన్‌పేట్ ముదిరాజ్ సంఘం కమిటీ హాల్ నిర్మాణ పనులకు శ్రీకారం



**మంథని, ఆగస్టు 14** బోయిన్‌పేట్ ముదిరాజ్ సంఘం కమిటీ హాల్ నిర్మాణ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మొదటి విడతగా రూ.15 లక్షలు, రెండో విడతగా రూ.20 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా కమిటీ హాల్ నిర్మాణ పనులకు ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డి, 7వ వార్డు కౌన్సిలర్ జంబోజు సమ్మయ్య, ఏఈ మౌనికతో పాటు బోయిన్‌పేట్ ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. కమిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# చైర్మన్,కమిషనర్ నేతృత్వంలో డ్రై ఫ్రైడే

## - డెంగ్యూ,మలేరియాపై అవగాహన




**పెబ్బేరు ఆగస్టు 14** పురపాలక పరిపాలన కమీషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 10వ వార్డులో శుక్రవారం డ్రై డే ఫ్రైడే, డెంగ్యూ,మలేరియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఇళ్ల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, జ్వరం, దగ్గు లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఆశా కార్యకర్తలకు తెలియజేయాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తేనే డెంగ్యూ, మలేరియా వ్యాప్తి చేసే దోమల లార్వా గుడ్లు పెట్టకుండా ఉంటుందని తెలిపారు. ఇళ్లలో చెత్తను మున్సిపల్ చెత్త ఆటోలోనే వేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, కమిషనర్ గణేష్, కౌన్సిలర్ మన్యం, మెప్మా కోఆర్డినేటర్ రాధ, వార్డు ఆఫీసర్ ధర్మతేజ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్ కుమార్, మండల ఆరోగ్య విస్తరణ అధికారి దామోదర్, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్,ఏఎన్ఎం శారద,ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల సత్వర పరిష్కారమే ధ్యేయం

## - గజపతినగరంలో ప్రజా దర్బార్ కార్యక్రమం
## - మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**గజపతినగరం, ఆగస్టు 14**
అర్జీల సత్వర పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.
శుక్రవారం గజపతినగరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన 32 మంది నుండి వినతులను స్వీకరించారు. ఇందులో గ్రామీణ ప్రాంతాలలో సిసి రోడ్లు, విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ, త్రాగునీరు, బస్ షెల్టర్, పోస్ట్ ఆఫీస్, అంగన్వాడి, ఎంపీపీ స్కూల్ భవనాల మరమ్మత్తుల తో పాటు రెవెన్యూ సంబంధిత వినతి పత్రాలు అందినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు అన్ని నియోజకవర్గాలలో అధికారులు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక తో పాటు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ఎంపీలు వారి వారి నియోజకవర్గాలలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని సూచించారన్నారు. ప్రజా దర్బార్ లో అందిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని అధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలోటిడిపి పోలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ పివిపి గోపాలరాజు, టిడిపి నాయకులు మక్కువ శ్రీధర్, రాపాక అచ్చం నాయుడు, కొండపల్లి భాస్కర నాయుడు, చప్పా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చెంచువాడ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత దుస్తుల పంపిణీ



**పెబ్బేరు,ఆగస్టు 14** స్థానిక చెంచువాడ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఏకరూప ఉచిత దుస్తులను మండల విద్యాధికారి జయరాములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ ఏడాది నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన రంగు, మెరుగైన కుట్టుతో కూడిన యూనిఫాంలను అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మౌలిక సదుపాయాలు కూడా కల్పిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు జి నరసింహగౌడ్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ పార్వతి శివసాయి,మెప్మా కోఆర్డినేటర్ రాధ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి,చిన్న రాములు, ఉపాధ్యాయులు స్వాతి,మాధురి,రాధ ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ కృష్ణవేణి,పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు స్వాతంత్ర స్ఫూర్తిని తెలియజేయాలి

- **గజపతినగరంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ**
- **ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగరాలి.**
- **ఇది మన దేశం మన బాధ్యత**

**మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు గారు**



**గజపతినగరం, ఆగస్టు 14,**
భావితరాలకు స్వాతంత్ర స్ఫూర్తిని తెలియజేయాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు పిలుపునిచ్చారు. శుక్రవారం గజపతినగరం పట్టణంలో జాతీయ జెండాలతో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద నుండి వంతెన మీదుగా మెయిన్ రోడ్డు, సబ్ స్టేషన్ మీదుగా ప్రధాన రహదారిలో భారత్ మాతాకు జై, జయహో భారత్ అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా భారతదేశానికి స్వాతంత్రం లభించిందని, స్వాతంత్ర స్ఫూర్తిని నింపుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని సూచించారు. మోటార్ సైకిల్ ర్యాలీ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కూడా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఇంటికి కూడా జాతీయ జెండాను కట్టి జాతీయతా భావాన్ని తెలియచేయాలన్నారు. మహాకవి గురజాడ చెప్పినట్లు దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ అన్న సూక్తిని ఆదర్శంగా తీసుకుని ఇది మన దేశం మన బాధ్యతగా ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. హర్ ఘర్ తిరంగా అనేది మన బాధ్యతగా గుర్తించాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నేటి యువతలో దేశభక్తిని పెంపొందించాలని పిలుపునిస్తున్నారని, ఆ దిశగా అడుగులు వేద్దామన్నారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు గారు మాట్లాడుతూ స్వాతంత్ర ఫలాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దేశం పట్ల, రాష్ట్రం పట్ల, మన ప్రాంతం పట్ల ప్రతి ఒక్కరు అభిమానంతో ఉండా లన్నారు. యువత దేశం పట్ల అభిమానంతో అంకితభావంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పడాల అరుణ గారు, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ పివిపి గోపాలరాజు, బీజేపీ నాయకురాలు రెడ్డి పావని, టిడిపి నాయకులు మక్కువ శ్రీధర్, రాపాక అచ్చం నాయుడు, కొండపల్లి భాస్కర నాయుడు, చప్పా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ఆర్టీసీ ఎండీ నుంచి లిఖితపూర్వక హామీ



**విశాఖ:**గత రెండు నెలలకుపైగా రాష్ట్రంలో ఆర్టీసీ జేఏసీ ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి వారు తలపెట్టిన నిరసనలు వాయిదా వేస్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ కన్వీనర్ శ్రీనివాసరావు వెల్లడించారు. ఆర్టీసీ జేఏసీ ఎలక్ట్రిక్? బస్సుల వ్యవహారం, నియామకాలు, సహా పలు సమస్యలతో యాజమాన్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పలు మార్లు సంబంధిత అధికారులతో చర్చలు జరిగి విఫలమవగా, కొన్ని మీటింగ్?లలో వివిధ సమస్యలకు పరిష్కారం దక్కింది. కానీ తమ డిమాండ్లు పూర్తిస్థాయిలో ఫలించలేదని ఆర్టీసీ ఐకాస నిరసన కొనసాగించింది. ఆ విషయంలో నమ్మకం కలిగింది: ఇప్పటికే వారు తమ డిమాండ్లపై ఆర్టీసీ ఎండీతో 5 సార్లు సమావేశమైనట్లు ఆర్టీసీ జేఏసీ కన్వీనర్ శ్రీనివాసరావు తెలిపారు. విద్యుత్ బస్సుల అంశంపై సానుకూల నిర్ణయం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. నియామకాల విషయంలో తమకు నమ్మకం కలిగిందన్నారు. సమస్యల పరిష్కారానికి ఆర్టీసీ ఎండీ నుంచి లిఖితపూర్వక హామీ వచ్చిందని జేఏసీ సభ్యుడు దామోదర్ వివరించారు.'జేఏసీ 40 సమస్యలను మా దృష్టికి తీసుకువచ్చింది. వాటన్నింటిని సామరస్యంగా పరిష్కరించాం. దాదాపు 70కి పైగా మందికి కారుణ్య నియామకం ఇచ్చాం. ఆర్టీసీ కార్పోరేషన్? భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకున్నాంహామీ ఇచ్చిన వాటిపై సర్క్యులర్ ఇస్తామని ఎండీ భరోసా ఇచ్చారన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల కోసం కొత్త జిల్లా కేంద్రాల్లో ఆస్పత్రులు ఏర్పాటు చేస్తామన్నారని దామోదర్ తెలిపారు. విశాఖలో 20 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు స్పష్టం చేశారు. ఆర్టీసీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనలో ఏపీ జేఏసీ సంపూర్ణ మద్దతు ఇస్తుంది. ఈ మేరకు వారి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తుంది. విద్యుత్? బస్సుల సమస్యపై ముందే స్పష్టత: గతంలో జరిగిన చర్చల్లో ఆర్టీసీలో విద్యుత్ బస్సులు ప్రవేశ పెట్టడంవల్ల వచ్చే సమస్యలు, ఇబ్బందులు అధిగమించేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తామని సంస్థ ఎండీ బాలసుబ్రహ్మణ్యం గత నెలలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులు లేవనెత్తిన అంశాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేయగా, ఆర్టీసీ జేఏసీ ప్రతినిధులతో చర్చలు సానుకూలంగా జులై నెలలోనే తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బారువలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' వేడుకలు

**బారువ, 14**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ఘనంగా జాతీయ పతాకాల ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి రామారావు గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్.ఎస్.ఎస్. (చీరా) యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీమతి స్నేహలత పల్లి మరియు యూనిట్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ తెప్పల రాజేంద్ర ప్రసాద్‌లు ఆధ్వర్యం వహించారు.
ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని, చేతిలో జాతీయ జెండాలతో బారువ వీధుల్లో దేశభక్తి నినాదాలు చేస్తూ ఘనంగా ర్యాలీ నిర్వహించారు. దేశ స్వాతంత్ర్య వజ్రోత్సవాల స్ఫూర్తిని చాటుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగరేయాలని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# బాధితునికి పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**పెబ్బేరు ఆగస్టు14** పట్టణ కేంద్రానికి చెందిన హమాలి బాలకృష్ణ ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొం దుతున్నాడు.విషయం తెలుసుకున్న మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవా రం ఆస్పత్రికి వెళ్లి బాలకృష్ణను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు అడిగి తెలు సుకున్నారు. బాధితుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సంద౯ర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు వల్లపు రెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి, ఖాదర్ బాషా పాల్గొన్నారు.


# బీబీ జైనబ్బి అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

**-చద్దార్ సమర్పణ, ప్రత్యేక ప్రార్థనలు,**
**-మాజీ ఎమ్మెల్యేని సన్మానించిన దర్గా కమిటీ సభ్యులు.**



**ఉరవకొండ, 14 ఆగష్టు**
అనంతపురం జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఉరవకొండ బీబీ జైనబ్బి దర్గా ఉరుసు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం రాత్రి వైఎస్సార్‌సీపీ ఉరవకొండ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి దర్గాను సందర్శించారు.ముందుగా గల్ఫ్, చద్దార్‌తో ఊరేగింపుగా దర్గాకు చేరుకున్న విశ్వేశ్వరరెడ్డి.. బీబీ జైనబ్బి అమ్మవారి సమాధికి చద్దార్ సమర్పించారు. అనంతరం మత పెద్దలతో కలిసి దర్గా సంప్రదాయం ప్రకారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉరుసు ఉత్సవాలకు హాజరైన హిందూ, ముస్లిం భక్తులకు విశ్వేశ్వరరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దర్గా కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి మహర్దశ - విమానాశ్రయం, రైల్వేలైన్ పారిశ్రామిక కారిడార్‌తో సరికొత్త రూపు



**ఆదిలాబాద్** ఎయిర్‌పోర్టు మంజూరు, మెగా పారిశ్రామిక కారిడార్, మరోవైపు ఆర్మూర్ రైల్వేలైన్?కు వేగంగా అడుగులు పడుతున్నాయి. మొత్తంగా ఆదిలాబాద్ జిల్లాకు మహర్దశ పట్టనుందని తెలుస్తోంది. స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వరాలు కురిపిస్తుండటంతో అనుకున్నవన్నీ పూర్తయినట్లయితే స్థానికంగా ఉన్న వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది. వివిధ పరిశ్రమల అనుబంధ విభాగాలు రానుండటంతో ఆదిలాబాద్ సమగ్ర అభివృద్ధికి అడుగులు పడనున్నాయి.విమానాశ్రయ కల నెరబోతోంది : ఆదిలాబాద్?లో రక్షణ శాఖకు చెందిన 369 ఎకరాల విశాలమైన స్థలం ఉన్నప్పటికీ విమానం ఎక్కే భాగ్యం కోసం ఎంతోమంది స్థానికులు ఎదురుచూస్తుండగా తాజాగా ఆ కల నెరవేరబోనుంది. ఐఏఎఫ్, ఏఏఐలు(ఎయిర్?పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా) సంయుక్తంగా ఏర్పాటుచేసే విమానాశ్రయం కోసం భూసేకరణ, ఇతర వ్యయాలకు సంబంధించి నిధులు మంజూరు చేస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో యుద్ధప్రాతిపదికన సర్వే జరుగుతోంది. విమానాశ్రయం ఏర్పాటు, పారిశ్రామికవేత్తల రాకతో స్థానికంగా పెట్టుబడులకు మరింత ఊతమివ్వనుంది. సరుకు రవాణాకు సంబంధించి కార్గో సౌకర్యంతో కొత్త కంపెనీల గోదాంల నిర్మాణం, స్టార్ హోటళ్లు, ఇతర వ్యాపారాలతోనూ స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.మెగా పారిశ్రామిక పార్క్?తో బహుళ ప్రయోజనాలు : భోరజ్ మండలంలో ఏర్పాటవ్వబోయే మెగా పారిశ్రామిక పార్క్‌తో జిల్లా వాసులకు ఎన్నో ప్రయోజనాలు చేకూరనున్నాయి. వెనుకబడిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు భారీ పరిశ్రమలు తీసుకురానున్నట్లుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో భూసేకరణపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టారు. ఇప్పటికే ఎంపిక చేసిన భూమి వివరాలను ప్రకటించారు. రాయితీలతో కేటాయింపు ఈ స్థలాలతో స్థానికులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవకాశం ఏర్పడుతుంది. కంపెనీల్లో ఉద్యోగాల కల్పన, ఇతర రీతిలో వేలాదిమంది నిరుద్యోగులకు ఇది ఉపాధి కల్పించనుంది.ఇండస్ట్రియల్ కారిడార్ లక్ష్యం – 10 వేల ఎకరాలుప్రస్తుతం ఎంపికచేసింది – 2062 ఎకరాలుఅదనంగా గుర్తించింది – 1300 ఎకరాలుకల సాకారం దిశగా అడుగులు : ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుంచి హైదరాబాద్ నగరానికి నేరుగా రైలు నడపాలని జిల్లా వాసుల చిరకాల వాంఛ. ప్రస్తుతం మహారాష్ట్ర మీదుగా తిరిగి వెళ్లాల్సి వస్తుండటంతో వ్యయప్రయాసలకు గురవుతున్నారు. ఆదిలాబాద్ నుంచి నిర్మల్ మీదుగా ఆర్మూర్ వరకు లైన్ నిర్మించినట్లయితే అక్కడి నుంచి సికింద్రాబాద్‌కు చేరుకోవచ్చు. ఆర్మూర్ లైన్ కోసం సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) సిద్ధమవడంతో భరోసా ఏర్పడింది. ఇటీవల జిల్లా ప్రజాప్రతినిధులతో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ చర్చించడం ప్రాజెక్టు వేగం మరింత పుంజుకోనుందనే ఆశలు రేకెత్తిస్తున్నాయి.

# ఉత్తరాంధ్రకు హిలోరా రిసార్ట్ మరో కలికితురాయి

**- ఎస్ కోట హిలోరా ఈకో రిసార్ట్స్ ఒప్పంద కార్యక్రమం**
**- ముఖ్యమంత్రి ముందుచూపుతో అభివృద్ధి పరుగులు**
**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు**





**విశాఖపట్నం, ఆగస్టు 14**
ఉత్తరాంధ్రకు హిలోరా రిసార్ట్ మరో కలికితురాయి లాంటి వంటిదని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం నోవాటెల్ హోటల్ లో జరిగిన హిలోరా ఈకో రిసార్ట్స్ ఒప్పంద కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ముందుచూపుతో ఉత్తరాంధ్ర అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. నాడు హైదరాబాదును అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచిన ఘనత కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి దక్కుతుందన్నారు. హిలోరా ఈకో రిసార్ట్, ద ఓజోన్ కలెక్షన్, కలర్స్ ఆఫ్ ఓ బ్లూ సంయుక్తంగా ఏ వి ఎన్ జి డెవలపర్స్ ఆధ్వర్యంలో 60 ఎకరాలలో 200 కోట్ల రూపాయలు పెట్టుబడితో కార్పొరేట్ స్థాయిలో రిసార్ట్ కట్టడానికి ఒప్పందం చేసుకోవటం చాలా గర్వంగా ఉందని, భోగాపురం అనంతరం తొలి ప్రాజెక్టుకి తొలి అడుగు పడిందన్నారు. ఎస్ కోటలో నిర్మించే ఈ రిసార్ట్ మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఊటీ, కొడైకెనాల్ లను తలపిస్తుందన్నారు. వారాంతపు సెలవులకు ప్రత్యేక విడిదిగా ఈ రిసార్ట్ ఉండబోతుందని, సినీ తారలు ఫంక్షన్లో జరుపుకోవడానికి జైపూర్ వెళతారని, దానికి దీటుగా రానున్న రోజుల్లో ఈ రిసార్ట్ కు పర్యాటకులు క్యూ కడతారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నాయకత్వంలో పర్యాటక రంగాన్ని ఎంతగానో అభివృద్ధి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున అమలు చేస్తూనే, మరోవైపు సంపద సృష్టిపై కూడా కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. యువ నాయకులు నారా లోకేష్ గారి సారధ్యంలో కార్పొరేట్, ఫార్మా కంపెనీలతో పాటు అనేక పరిశ్రమలు కూడా వస్తున్నాయన్నారు. రెండు సంవత్సరాల లోనే ఈ టూరిస్ట్ రిసార్ట్ ను ప్రారంభిస్తామని సంస్థ సభ్యులు చెప్పటం సంతోషకరమన్నారు. విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధికి నాంది పలికే ప్రతి ఒక్కరికి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు సహకారం అందజేస్తారని, ఈ రిసార్ట్ ద్వారా ఉత్తరాంధ్రకు మరింత ఖ్యాతి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఆసియా ఎట్మాస్ఫియర్ కోర్ ఎండి సౌభాగ్య మహాపాత్రో, ఏవిఎన్జీ డెవలపర్స్ ఎండి ఏవిఎన్ గోవిందరావు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లాలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సన్నద్ధం

**- పతాకావిష్కరణలో పాల్గొననున్న రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్**
**- ఫుల్ డ్రెస్ రిహార్సల్స్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు**
**- ఆకట్టుకున్న పోలీస్ బైక్ విన్యాసాలు, వివిధ శాఖల శకటాల ప్రదర్శన, డ్రమ్స్ ప్రదర్శన**









**విజయవాడ: ఆగస్టు 14, 2026.**
ఎన్టీఆర్ జిల్లాలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో ఆగస్టు 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి శుక్రవారం నిర్వహించిన ఫుల్ డ్రెస్ మాక్ రిహార్సల్స్‌ను జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు పరిశీలించారు.పెరేడ్ వాహనంలో ప్రయాణించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ రిహార్సల్స్‌ను ఆసాంతం పరిశీలించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం, పోలీస్ బైక్ విన్యాసాలు, సిద్ధార్థ కళాశాల మహిళల డ్రమ్స్ ప్రదర్శన, పోలీస్ పెరేడ్, వందన స్వీకరణ, వివిధ ప్రభుత్వ శాఖల పెరేడ్ తదితర కార్యక్రమాలను వీక్షించారు.ప్రదర్శనల్లో పాల్గొన్న పోలీసు సిబ్బంది, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత క్రమశిక్షణతో, ఆకట్టుకునే రీతిలో నిర్వహించేలా తుది ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మాట్లాడుతూ, ఎన్టీఆర్ జిల్లాలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను రాష్ట్రస్థాయి వేడుకలను తలపించేలా ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆగస్టు 15న నిర్వహించనున్న ప్రధాన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేలా శకటాల ప్రదర్శన నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ శాఖల అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతిబింబించే శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని చెప్పారు. అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలు, పోలీస్ బైక్ విన్యాసాలు, డ్రమ్స్ ప్రదర్శనలు, వివిధ శాఖల పెరేడ్ తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ స్ఫూర్తిని, దేశభక్తిని, ఐక్యతా భావాన్ని చాటాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వేడుకలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, విద్యార్థులు, అతిథులు పోలీస్ అధికారులు, సిబ్బంది సూచనలను పాటించి సహకరించాలని కోరారు. ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, భద్రతా చర్యలకు సంబంధించి పోలీసుల సూచనలను పాటించడం ద్వారా వేడుకలు సజావుగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం. ధ్యాన్ చంద్ర, డీసీపీ కె.జి.వి. సరిత, విజయవాడ ఆర్డీఓ వెన్నెల శీను, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేక గ్రీవెన్స్‌తో సమస్యలకు సత్వర పరిష్కారం

**- విజయవంతంగా నియోజకవర్గస్థాయి పీజీఆర్ఎస్**
**- అర్జీల పరిష్కారంపై నిరంతర పర్యవేక్షణ**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



**జగ్గయ్యపేట, ఆగస్టు 14, 2026**

ప్రజలకు చేరువగా వారి సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపించేందుకు నియోజకవర్గ స్థాయి ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) దోహదం చేస్తోందని.. ఈ ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాలు విజయవంతంగా ముందుకెళ్తున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు.ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు సందర్శనలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జగ్గయ్యపేట నియోజకవర్గంలో వత్సవాయి శ్రీ వాసవీ కళ్యాణ మండపంలో ప్రత్యేక గ్రీవెన్స్ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. స్థానిక ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి.. వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ప్రతిసోమవారం కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని.. అయితే అక్కడికి వివిధ కారణాల వల్ల రాలేనివారికి ప్రత్యేక గ్రీవెన్స్ ద్వారా మేలు జరుగుతోందన్నారు. 22ఏ నుంచి తొలగింపు వంటి వ్యక్తిగత సమస్యలతో పాటు మంచి నీటి సరఫరా, శ్మశాన వాటిక వంటి సమాజ శ్రేయస్సుతో ముడిపడిన అంశాలకు సంబంధించి అర్జీలు వస్తున్నాయని.. వీటిని క్షుణ్నంగా పరిశీలించి నిర్దేశ గడువులోగా పరిష్కరించడం జరుగుతోందన్నారు. అర్జీల పరిష్కారంపై నిరంతర పర్యవేక్షణ ఉంటోందన్నారు. ఈ రోజు జరిగిన గ్రీవెన్స్‌లో 106 అర్జీలు రాగా వీటిలో రెవెన్యూకు సంబంధించి 68, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 9, సర్వేకు సంబంధించి 8 అర్జీలు ఉన్నాయని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ స్వయంగా మండల కేంద్రాలకు వచ్చి ప్రజల సమస్యలను తెలుసుకోవడం వల్ల వాటిని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించే అవకాశం ఏర్పడుతోందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆర్థిక భారం లేని సమస్యలు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణం వంటి అంశాలతో పాటు రెవెన్యూ సంబంధిత సమస్యలైన భూముల కొలతలు, రికార్డుల్లో తేడాలు, ఇతర రెవెన్యూ సమస్యలపై అధికారులు ప్రత్యక్షంగా స్పందించే అవకాశం ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు కూడా ఈ కార్యక్రమం ద్వారా పరిష్కారమవుతున్నట్లు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో జి.అనిల్ కుమార్, పీజీఆర్ఎస్ జిల్లా నోడల్ అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలంక జట్టును తేలికగా తీసుకోవద్దు

## • శ్రీలంక కెప్టెన్ ధనంజయ డి సిల్వా




శ్రీలంకలోని గాలే అంతర్జాతీయ స్టేడియం వేదికగా ఆగస్టు 15 నుంచి భారత్, శ్రీలంక జట్ల మధ్య రెండు మ్యాచ్? ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా మొదటి మ్యాచ్ ప్రారంభం కానుంది. తొమ్మిదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టు టెస్ట్ సిరీస్ ఆడేందుకు శ్రీలంకలో అడుగుపెట్టింది. ఈ నేపథ్యంలో శ్రీలంక కెప్టెన్ ధనంజయ డి సిల్వా మీడియా సమావేశంలో మాట్లాడుతూ టీమిండియాను హెచ్చరించారు. ఆతిథ్య శ్రీలంక జట్టును తేలికగా తీసుకోవద్దని.. ఈ సిరీస్ టీమిండియాకు అంత సులభంగా ఉండబోదని స్పష్టం చేశారు. భారత్, శ్రీలంక జట్లు చివరిసారిగా 2022లో బెంగళూరులో డే-నైట్ టెస్టులో తలపడ్డాయి. ఆ మ్యాచ్‌లో రోహిత్ శర్మ నాయకత్వంలోని టీమిండియా 238 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. అయితే ఆ తర్వాత ఈ రెండు జట్లు సుదీర్ఘ కాలం పాటు టెస్టుల్లో ఎదురు పడలేదు. ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పరంగా ఈ సిరీస్ అత్యంత కీలకమైనదని.. ప్రస్తుతం స్టాండింగ్స్ లో మెరుగైన స్థానంలో ఉన్న శ్రీలంక భారత్ కు గట్టి పోటీనిస్తుందని ధనంజయ డి సిల్వా ధీమా వ్యక్తం చేశారు. సాధారణంగా గాలే స్టేడియం పిచ్ స్పిన్నర్లకు విపరీతంగా సహకరిస్తుందనే పేరుంది. అయితే ఈ సారి పిచ్ పరిస్థితులు భిన్నంగా ఉంటాయని శ్రీలంక కెప్టెన్ తెలిపారు. గత కొన్ని రోజులుగా పడుతున్న వర్షాల కారణంగా గ్రౌండ్ సిబ్బంది పూర్తి స్థాయిలో పిచ్ ను సిద్ధం చేయలేకపోయినప్పటికీ.. ఈ వికెట్ బ్యాటర్లకు బాగా సహకరిస్తుందని ఆయన వెల్లడించారు. ఇరు జట్ల బ్యాటర్లకు మంచి పరుగులు సాధించే అవకాశం ఉంటుందని డి సిల్వా అభిప్రాయపడ్డారు. గాయపడిన కుశాల్ మెండిస్ స్థానంలో సీనియర్ వికెట్ కీపర్ నిరోషన్ డిక్వెల్లాను జట్టులోకి తీసుకోవడంపై డి సిల్వా వివరణ ఇచ్చారు. 'గాలే స్టేడియంలో వికెట్ కీపింగ్ చేయడం చాలా సవాలుతో కూడుకున్నది. అందుకే టాలెంటెడ్ వికెట్ కీపర్ అవసరం ఏర్పడింది" అని శ్రీలంక కెప్టెన్ తెలిపారు. అలాగే ఈ మ్యాచ్ ద్వారా యువ ఆఫ్ స్పిన్నర్ కేశర నువంత టెస్టుల్లోకి అరంగేట్రం చేసే అవకాశం ఉందని తెలిపారు.

# తొలి టెస్ట్‌కు భారీ అడ్డంకి!



భారత టెస్ట్ టీమ్ చారిత్రాత్మక మ్యాచ్‌కు సిద్ధమైంది. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా శనివారం గాలే వేదికగా జరిగే తొలి మ్యాచ్‌లో ఆతిథ్య శ్రీలంకతో అమీతుమీ తేల్చుకోనుంది. ఇది టెస్ట్‌ల్లో టీమిండియాకు 600వ మ్యాచ్ కావడం విశేషం. స్వాతంత్ర్యదినోత్సవం నాడే ఈ మ్యాచ్ ప్రారంభమవుతుండటం మరింత ప్రత్యేకత సంతరించుకుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)లో భాగంగా జరుగుతున్న ఈ సిరీస్ టీమిండియాకు అత్యంత కీలకం. డబ్ల్యూటీసీ 2027 ఫైనల్ బెర్త్ దక్కాలంటే ఈ సిరీస్‌ను టీమిండియా క్లీన్ స్వీప్ చేయాలి. దాంతోనే విజయమే లక్ష్యంగా శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని టీమిండియా బరిలోకి దిగుతోంది. శ్రీలంక కండిషన్స్‌కు అలవాటు పడేందుకు 10 రోజుల ముందే అక్కడికి వెళ్లి సన్నదమైంది. వామప్ మ్యాచ్ కూడా ఆడి గెలిచింది. అయితే తొలి టెస్ట్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. ఇప్పటికే వర్షం కారణంగా గాలే వేదికగా టీమిండియా సన్నాహకాలకు అంతరాయం ఏర్పడింది. శుక్రవారం కూడా టీమిండియా ప్రాక్టీస్ సెషన్‌కు వర్షం అడ్డంకిగా మారింది. తొలి టెస్ట్ జరిగే ఐదు రోజుల పాటు వర్షం అంతరాయం కలిగించే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. శనివారం గాలేలో వాతావరణం మేఘావృతమై, చల్లని గాలులు వీచడంతో పాటు చిరు జల్లులు కురిసే అవకాశం ఉంది. కాబట్టి మ్యాచ్ కాస్త ఆలస్యంగా ప్రారంభం కావచ్చు. ఉష్ణోగ్రతలు 30-31డిజ మధ్య ఉండే అవకాశం ఉండగా.. గాలిలో తేమ కారణంగా ఉక్కపోతతో ఆటగాళ్లు ఇబ్బందులు ఎదుర్కోవచ్చు. అక్యూవెదర్ రిపోర్ట్ ప్రకారం.. శనివారం ఉదయం 90 శాతం వర్షం పడే అవకాశం ఉంది. 5.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదవుతుందని అంచనా వేసింది. గంటకు సుమారు 20-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. రెండో రోజైన ఆదివారంతో పాటు తర్వాతి సోమవారం, మంగళవారం, బుధవారాల్లో కూడా వర్షం అంతరాయం కలిగించే అవకాశం ఉంది. దాంతో మ్యాచ్‌కు పదే పదే అంతరాయం ఏర్పడవచ్చు. 2017లో చివరిసారిగా శ్రీలంక పర్యటనకు వెళ్లిన టీమిండియా.. కోహ్లీ సారథ్యంలో 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. గాలేలో చివరిసారిగా జరిగిన టెస్ట్‌లో టీమిండియా 304 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది.

# తుది జట్టు ఎంపిక తలనొప్పిగా మారింది

## టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్




స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా టీమిండియా ఆడే 600వ టెస్ట్ మ్యాచ్‌కు నాయకత్వం వహించడం చాలా గర్వంగా ఉందని కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)2027 ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోవడమే తమ ముందున్న ఏకైక లక్ష్యమని చెప్పాడు. తుది జట్టు ఎంపిక తలనొప్పిగా మారిందన్నాడు. డబ్ల్యూటీసీ 2027 సైకిల్‌లో భాగంగా శ్రీలంక పర్యటనలో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. రేపు( శనివారం) గాలే అంతర్జాతీయ మైదానంలో ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇది భారత్‌కు 600వ టెస్ట్ మ్యాచ్. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం నాడే ఈ మ్యాచ్ జరుగుతుండటం ప్రత్యేకంగా నిలిచింది. ఈ సిరీస్‌కు టీమిండియా అన్ని విధాల సిద్ధమైంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో శుభ్‌మన్ గిల్ పాల్గొన్నాడు. సిరీస్ గెలిచి డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ రేసులో నిలవడమే తమ లక్ష్యమని స్పష్టం చేశాడు. 'కెప్టెన్సీ బాధ్యతల్లో నేను చాలా సౌకర్యంగా ఉన్నా. శ్రీలంకతో టెస్ట్ సిరీస్ గెలిచి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్ బెర్త్ ఆశలు సజీవంగా ఉంచుకోవడమే మా లక్ష్యం. డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ దక్కాలంటే.. కనీసం మేం ఏడు టెస్ట్‌ల్లో గెలవాల్సిన అవసరం ఉంది. ఇక్కడి నుంచి ఫ్రెష్‌గా మొదలుపెడుతాం. అంతేకాకుండా స్వాతంత్ర్య దినోత్సవం నాడే భారత్ 600వ టెస్ట్ మ్యాచ్ ఆడుతోంది. ఇలాంటి చారిత్రాత్మక పోరుకు సారథ్యం వహించడం నాకు దక్కిన గొప్ప గౌరవం. మెరుగైన ప్రదర్శన చేసేందుకు ఆటగాళ్లకు కాస్త సమయం ఇవ్వాలి. కొందరికీ కాస్త ఎక్కువ సమయం పడుతుంది.

అయినా సరే వారికి అండగా ఉంటాం. మూడో స్థానంలో సాయి సుదర్శన్ మెరుగ్గా రాణించాడు. కానీ అతను గాయం కారణంగా తప్పుకోవాల్సి వచ్చింది. బీసీసీఐ సీఓఈ, టీమ్ మేనేజ్‌మెంట్ మధ్య ఎలాంటి గ్యాప్ లేదు. మేం కోరుకున్నంత వేగంగా సాయి సుదర్శన్ కోలుకోలేకపోయాడు. అయితే మా జట్టులోని 15 మంది ఆటగాళ్లపై మాకు నమ్మకం ఉంది. తుది జట్టును ఇంకా ఖరారు చేయలేదు. పేసర్ల ఎంపిక తలనొప్పిగా మారింది. గుర్నూర్ బ్రార్ పాత బంతితోనూ అద్భుతంగా బౌలింగ్ చేయగలడు. బౌన్స్‌ను కూడా రాబడతాడు. అయితే ప్రసిద్ధ్ కృష్ణ వామప్ మ్యాచ్‌లో కూడా సత్తా చాటాడు. సిరాజ్‌తో పాటు రెండో పేసర్ ఎవరా? అనేది తేల్చుకోలేకపోతున్నాం. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని తుది జట్టును ఎంపిక చేస్తాం.'అని శుభ్‌మన్ గిల్ స్పష్టం చేశాడు.




# సర్ఫరాజ్ స్పిన్‌ను సమర్థవంతంగా ఆడగలడు

## • టీమిండియా క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్

శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు ముందు టీమిండియా క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్‌కు తన బాధ్యతలపై మేనేజ్‌మెంట్ స్పష్టతనిస్తే ఉప ఖండపు రారాజుగా ఎదుగుతాడని తెలిపాడు. సర్ఫరాజ్ ఖాన్ స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఆడగలడని అభిప్రాయపడ్డాడు. శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. శనివారం(ఆగస్ట్ 15) నుంచి గాలే ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా తొలి టెస్ట్ మొదలవ్వనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027 ఫైనల్ బెర్త్‌పై ఆశలు సజీవంగా ఉండాలంటే.. ఈ సిరీస్ గెలవడం టీమిండియాకు కీలకం. అయితే భారత జట్టును గాయాల బెడద వేధిస్తోంది. జస్‌ప్రీత్ బుమ్రా, సాయి సుదర్శన్, వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి గాయాలతో జట్టుకు దూరమయ్యారు. సాయి సుదర్శన్ స్థానంలో సర్ఫరాజ్ ఖాన్ జట్టులోకి వచ్చాడు. తాజాగా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా ఈ సిరీస్ గురించి మాట్లాడిన అశ్విన్.. సర్ఫరాజ్ ఖాన్‌కు తన బాధ్యతల గురించి క్లారిటీ ఇవ్వాలని మేనేజ్‌మెంట్‌కు సూచించాడు. 'సాయి సుదర్శన్ గాయంతో సర్ఫరాజ్ ఖాన్ జట్టులోకి వచ్చాడు. సర్ఫరాజ్‌కు జట్టులో తన పాత్రపై క్లారిటీ ఇవ్వాలి. కొన్ని కండిషన్స్‌లో అతని సామర్థ్యంపై సందేహం ఉంటే ఆ విషయాన్ని అతనికి చెప్పాలి. ఉపఖండం కండిషన్స్‌లోనే నువ్వు రాణించగలవు, అప్పుడే నీకు అవకాశం ఇస్తామని చెప్పాలి. అప్పుడు సర్ఫరాజ్ ఖాన్ కూడా తన సమయాన్ని వృథా చేసుకోడు. మంచి స్పిన్‌ను ఎలా ఎదుర్కోవాలో మరింత ఫోకస్ పెడుతాడు. ఉంపఖండపు పరిస్థితుల్లో రారాజుగా మారుతాడు. తన కెరీర్‌ను నిర్మించుకుంటాడు. స్పిన్ కాకుండా ఇతర కండీషన్స్‌లో అతను రాణించలేడని భావిస్తే.. ఆ విషయాన్ని అతనికి చెప్పాలి.'అని అశ్విన్ సూచించాడు. అయితే తుది జట్టులో సర్ఫరాజ్ ఖాన్‌కు బదులు ముందుగా ధ్రువ్ జురెల్‌కు అవకాశం ఇవ్వాలని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. గాలె స్టేడియం స్పిన్‌కు అనుకూలంగా ఉంటుంది. ఈ క్రమంలోనే ధ్రువ్ జురెల్‌కు బదులు సర్ఫరాజ్ ఖాన్‌కు అవకాశం ఇవ్వాలని మాజీ క్రికెటర్లు సూచిస్తున్నారు. సర్ఫరాజ్ ఖాన్ స్పిన్‌ను సమర్థవంతంగా ఆడగలడని పేర్కొంటున్నారు. మరోవైపు ధ్రువ్ జురెల్ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. ఈ క్రమంలోనే సర్ఫరాజ్ ఖాన్‌కు అవకాశం దక్కుతుందా? లేదా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.

# జెమిమా రోడ్రిగ్స్‌కు గాయం..




ఇండియన్ ఉమెన్స్ క్రికెట్ టీమ్ స్టార్ బ్యాటర్ జెమిమా రోడ్రిగ్స్ ఇంజ్యూరీ కారణంగా రాబోయే రెండు బిగ్ టోర్నమెంట్లకు దూరమైంది. ఇంగ్లాండ్ లో జరిగిన 'ద హండ్రెడ్' లీగ్ లో ఆడుతున్న సమయంలో హామ్‌స్ట్రింగ్ గాయం వల్ల ఆమె రాబోయే ఉమెన్స్ ఆసియా కప్ తో పాటు ఏషియన్ గేమ్స్ నుంచి కంప్లీట్ గా రూల్ అవుట్ అయింది. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ (సీఓఈ) మెడికల్ టీమ్ ఆమెను పరిశీలించి, గాయం తీవ్రత ఎక్కువ ఉండటంతో రెస్ట్ అవసరమని తెలిపినట్లు బిసిసిఐ శుక్రవారం అధికారికంగా వెల్లడించింది. "ఆగస్టు 3న ఇంగ్లాండ్ లో 'ద హండ్రెడ్' మ్యాచ్ ఆడుతుండగా జెమిమా కుడి తొడ కండరాల గాయానికి గురైంది. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీజు) లో బిసిసిఐ మెడికల్ టీమ్ ఆమెకు క్లినికల్ టెస్టులు నిర్వహించింది. ఈ టెస్టుల్లో ఆమెకు హై-గ్రేడ్ టియర్ ఉన్నట్లు తేలింది" అని బోర్డు ఒక ప్రకటనలో పేర్కొంది. దాంతో యూఏఈ వేదికగా జరగబోయే ఆసియా కప్, జపాన్ లో జరగబోయే ఏషియన్ గేమ్స్ కు జెమిమా దూరమవ్వక తప్పలేదు. 25 ఏళ్ల జెమిమా స్థానంలో ప్రతీక రావల్ ను ఉమెన్స్ సెలెక్షన్ కమిటీ రీప్లేస్‌మెంట్ గా ఎంపిక చేసింది. ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 13 వరకు దుబాయ్ వేదికగా ఏసీసీ ఉమెన్స్ ఆసియా కప్ జరగనుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు జపాన్ లోని ఐచి-నగోయా వేదికగా ఏషియన్ గేమ్స్ జరగనున్నాయి. కీలకమైన ఈ రెండు టోర్నీలకు ముందు స్టార్ బ్యాటర్ దూరం కావడం భారత జట్టుకు బిగ్ షాక్ అనే చెప్పాలి. జెమిమా రోడ్రిగ్స్ స్థానంలో ప్రతీక రావల్ ఎంట్రీతో బిసిసిఐ అప్‌డేటెడ్ స్క్వాడ్ ను రిలీజ్ చేసింది. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్ గా, స్మృతి మంధాన వైస్ కెప్టెన్ గా టీమ్ ను లీడ్ చేయనున్నారు. జట్టులో షెఫాలీ వర్మ, భారతి ఫుల్మాలి, దీప్తి శర్మ, రిచా ఘోష్ (వికెట్ కీపర్), జి. కమలిని (వికెట్ కీపర్), అరుంధతి రెడ్డి, ప్రేమ రావత్, రాధా యాదవ్, శ్రీ చరణి, రేణుకా ఠాకూర్, నందిని శర్మ, క్రాంతి గౌడ్, ప్రతీక రావల్ ఉన్నారు.



# బ్లాక్‌హాక్స్ జట్టులో నలుగురు తెలుగోళ్లు

## - గోవా గార్డియన్స్ ట్రోఫీలో శుభారంభం

**గోవా:** ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్) ఫ్రాంచైజీ హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ జట్టు ఇటీవల విజయవాడలో నిర్వహించిన అండర్-21 ట్రయల్స్‌లో ప్రతిభావంతులైన తెలుగు నలుగురు తెలుగు క్రీడాకారులకు జట్టులోకి తీసుకుంది. కార్తిక్ ( గుంటూరు), ధీమన్ ( వైజాగ్), స్రునిక్ (పెద్దపల్లి), అక్షిత్ ( వరంగల్ ) బ్లాక్‌హాక్స్ జట్టులో నిలిచారు. గోవా వేదికగా శుక్రవారం ప్రారంభమైన అండర్-21 గోవా గార్డియన్స్ ట్రోఫీలో బ్లాక్ హాక్స్ జట్టు శుభారంభం చేసింది. బెంగళూరుపై హైదరాబాద్ 3-0తో నెగ్గింది. హైదరాబాద్ 15-8, 15-13, 16-14తో హ్యాట్రిక్ సెట్లలో నెగ్గి, విజయం సాధించింది. ఈ ట్రోఫీలో బ్లాక్ హాక్స్ సహా పీవీఎల్‌లోని పది జట్లు పోటీ పడుతున్నాయి.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఓ కుటుంబ కథా చిత్రమ్...

## విశ్వనాథ్ అండ్ సన్స్




కొన్నేళ్లుగా కుటుంబ కథలు అరుదుగా తెరకెక్కుతున్నాయి. అగ్ర కథానాయకులైతే అటువైపు దృష్టిపెట్టడమే మానేశారు. ఈమధ్యే మళ్లీ ఆ కథలకు పూర్వ వైభవం వస్తున్నట్టు అనిపిస్తోంది. పలువురు యువ దర్శకులు కుటుంబ కథలపై మళ్లీ దృష్టిపెడుతున్నారు. దర్శకుడు వెంకీ అట్లూరి తమిళ కథానాయకుడు సూర్యతో 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమా ద్వారా అదే ప్రయత్నం చేశారు. సంజయ్ విశ్వనాథ్ (సూర్య) ఓ సంపన్న కుటుంబానికి చెందిన వారసుడు. పేరున్న వ్యాపారవేత్త అయినా, 40 ఏళ్లు వచ్చినా వివాహం చేసుకోడు. తల్లి (రాధిక శరత్‌కుమార్) మాత్రం పెళ్లి చేసుకోవాలని, వారసుడిని కని ఇవ్వాలని పోరు పెడుతుంటుంది. దాంతో అమెరికా వెళ్లి సరోగసి ద్వారా ఓ బాబుని కని ఇంటికి తీసుకొస్తాడు. కానీ ఊహించని రీతిలో ఆ చిన్నారి అనారోగ్యానికి గురవుతాడు. చికిత్స చేసే క్రమంలో ఆ చిన్నారికి కన్నతల్లి అవసరం ఏర్పడుతుంది. దాంతో ఆమెని వెతుక్కుంటూ మళ్లీ అమెరికా వెళతాడు సంజయ్ విశ్వనాథ్. మరి తన బాబుకు జన్మనిచ్చిన తల్లి దొరికిందా? ఇంతకీ ఆమె ఎవరు? అమెరికా నుంచి ఇండియాకి రావడానికి అంగీకరిస్తుందా? లేదా? సంజయ్ పెళ్లి విషయంలో తన తల్లి కోరికని నెరవేర్చాడా?


సంజయ్ జీవితంలో మదన కామేశ్వరి అలియాస్ మ్యాడీ (మమిత బైజు) ఎలా వచ్చింది? తదితర విషయాలన్నీ హృద్యంగా చిత్రీకరించారు. ఇంటిల్లిపాదీ కలిసి ఆస్వాదించే స్వచ్ఛమైన వినోదం, భావోద్వేగాలున్న సినిమా ఇది. హృదయాల్ని హత్తుకునే ఓ కుటుంబ కథని తెరపైకి తీసుకొచ్చారు వెంకీ అట్లూరి. తన శైలి క్లాస్, పరిణతితో కూడిన రచనతో సూర్యలోని క్లాస్ నటుడిని ఆవిష్కరించిన తీరు ఈ సినిమాకి హైలైట్. హీరో హీరోయిన్ల మధ్య వయసు తేడా, సరోగసీ ద్వారా కన్న బిడ్డతో ముడిపడిన భావోద్వేగాలు ఈ కథకు కొత్తదనం తీసుకొచ్చాయి. సంజయ్ – మ్యాడీ కలిసినప్పటి నుంచి సినిమాలో సందడే సందడి. ముఖ్యంగా సంజయ్ తల్లితో కలిసి మ్యాడీ చేసే అల్లరి చాలా బాగుంటుంది. కొన్ని సున్నితమైన సన్నివేశాల్ని దర్శకుడు డీల్ చేసిన తీరు చాలా బాగుంటుంది. సూర్య, మ్యాడీ బంధం ఏ తీరానికి చేరుతుందన్న ఆసక్తిని రేకెత్తిస్తూ ద్వితీయార్ధం మొదలవుతుంది. అయితే, కోర్ట్ సన్నివేశాలు, ఆ తర్వాత చోటు చేసుకునే నాటకీయ పరిణామాలతో వచ్చే సీన్లు పెద్దగా ఆకట్టుకోకపోగా కథ అక్కడక్కడే తిరుగుతున్నట్టు అనిపిస్తుంది. అంతలోనే రాధిక పాత్ర నేపథ్యంలో వచ్చే మలుపుతో కథ అనూహ్యంగా మరో దారిని తీసుకుంటుంది. దాంతో సినిమా కాస్త పక్కదారి పట్టినట్లు అనిపిస్తుంది. అంజలీదేవి (రవీనా టాండన్), ఆమె కూతురు, తల్లిదండ్రులతో ముడిపడిన సన్నివేశాల్లో కొన్ని భావోద్వేగాలు, నాజర్ పాత్రతో కొంత హాస్యం పండటం సినిమాకి కలిసొస్తుంది. ఈ కథకు ముగింపు కూడా క్లాస్‌గానే ఉంటుంది. ఇలాంటి కథలకు ఇదే సరైన ముగింపు అనిపిస్తుంది కానీ, మరింత హంగామా కోరుకునేవాళ్లకు అది సంతృప్తిని ఇవ్వకపోవచ్చు. సూర్యలోని క్లాస్ నటుడిని పూర్తిగా వాడుకున్న సినిమా ఇది. ఆయన పండించిన భావోద్వేగాలు సినిమాకి హైలైట్. మ్యాడీగా మమిత బైజు నటన ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణ. జీవీ ప్రకాశ్‌కుమార్ పాటలు, నేపథ్య సంగీతం సినిమాకి బలం. విజువల్స్ ఆకట్టుకుంటాయి. దర్శకుడు వెంకీ రచన, మాటలు చాలా బాగున్నాయి.

# అతీంద్రియ శక్తుల

# హర్రర్ స్టోరీ అగథ




ఈ వారం వరుస చిత్రాలు బాక్సాఫీస్‌కు క్యూ కట్టాయి. వాటిలో 'అగధ' ఒకటి. చిన్నప్పుడే తల్లిదండ్రుల్ని కోల్పోయిన ఓ యువతి మహాదేవి (కామాక్షి భాస్కర్ల). బాబాయ్ (భానుచందర్) దగ్గర వాళ్ల పిల్లలతో కలిసే పెరుగుతుంది. అనుకోకుండా ఓ రోజు ఓ దైవ శక్తి కనిపించి ఆమెను ఓ కొత్త మార్గంలో నడిపిస్తుంది. అప్పట్నుంచి ఆ శక్తి చెంతనే గడుపుతూ పెరిగి పెద్దదవుతుంది. అక్కడికి ఓ సాధువు వచ్చి కొన్ని యంత్ర, తంత్ర విద్యల్ని నేర్పించి, వాటిని ప్రజల మంచి కోసం ఉపయోగించాలని కోరతాడు. అప్పట్నుంచి ప్రజల్ని వేధించే అతీత శక్తుల నుంచి కాపాడుతూ పేరు సంపాదిస్తుంది. అందుకే ఆ చుట్టు పక్కల ప్రాంతాల్లో మహాదేవి అంటే ఎంతో పేరు. అలాంటి మహాదేవిని పెంచిన బాబాయ్ కుటుంబానికి అగధ అనే అతీత శక్తి నుంచి ముప్పు ఏర్పడుతుంది. గర్భంతో ఉన్న బాబాయ్ కూతురు ఆత్మహత్య చేసుకుంటుంది. ఆమెతోపాటు మరిన్ని మరణాలూ చోటు చేసుకుంటాయి. దాంతో తన కుటుంబాన్ని కాపాడుకోవడానికని సొంతూరికి వెళ్లాక అక్కడ మహాదేవికి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి?ఇంతకీ అగధ ఎవరు?మహాదేవి కుటుంబాన్నే లక్ష్యంగా చేసుకోవడానికి కారణమేమిటి?దైవిక శక్తుల అండ ఉన్న మహాదేవికీ, అగధకీ మధ్య పోరాటం ఎలా సాగింది?ఎవరు గెలిచారన్నది చిత్ర కథ. చాలా రోజుల తర్వాత కేవలం భయాన్ని, థ్రిల్‌ని పంచడమే లక్ష్యంగా రూపొందిన సినిమానే... 'అగధ'. థ్రిల్లర్ సినిమాలకి తగ్గ వేగం ఇందులో కొరవడినా... ఆసక్తిని రేకెత్తించే కథా ప్రపంచంతోనూ, గాఢతతో కూడిన సన్నివేశాలతోనూ సినిమా చాలావరకూ లక్ష్యాన్ని అందుకుందీ చిత్రం. దైవ శక్తికీ, చీకటి శక్తికీ మధ్య సాగే పోరాటం చాలా సినిమాల్లో చూసినా అగధ చుట్టూ మలిచిన హారర్ సన్నివేశాలు, ద్వితీయార్ధంలో అనూహ్యమైన మలుపులు సినిమాని ప్రత్యేకంగా మార్చాయి. హత్యల వెనకున్న అసలు కారణాల్ని మహాదేవి తనకు తెలిసిన విద్యల్ని ఉపయోగిస్తూ పరిశోధించే తీరు సినిమాకి హైలైట్. అసలు గుహలో ఉన్న అగధ ఎవరనే అంశంతోపాటు, ఆ రోజు గుహలోపల ఏం జరిగిందనే విషయాల చుట్టూ సాగే ద్వితీయార్ధంలో అనూహ్యమైన మలుపులు రక్తికట్టిస్తాయి. ముఖ్యంగా కథానాయకుడి పాత్రలో రెండో కోణం, అగధ ఆత్మ తరచూ ఎవరో ఒకరిలోకి దూరిపోయి చేసే హంగామా ఆకట్టుకుంటాయి. అయితే, కథలో ఒక దశ దాటిన తర్వాత ఇన్ని మలుపులా అనిపిస్తాయి. పతాక సన్నివేశాల్లో కాలయంత్రంతో ప్రతినాయకుడిని బంధీగా మార్చడమనే అంశం కొత్తగా ఉంటుంది. మొత్తంగా చాలా రోజుల తర్వాత పూర్తిస్థాయి హారర్ థ్రిల్లర్ సినిమా అనుభూతిని పంచడంలో ఈ చిత్రం విజయం సాధించింది. కథకుడిగా కంటే దర్శకుడిగా సినిమాపై ప్రభావం చూపించారు ఎం.ఎస్.రాజు. అతీత శక్తులతో కూడిన కథా నేపథ్యం ఆసక్తిని రేకెత్తించినా, కథన రచన పాత పద్ధతుల్లోనే సాగింది. నిర్మాతగా ఆయన సినిమాల్లో కనిపించిన ప్రమాణాలకు తగ్గట్టుగానే, దర్శకుడిగా ఈ సినిమాని నాణ్యంగా తెరపైకి తీసుకొచ్చారు.



# టాక్సిస్ కోసం కియారా చాలా కష్టపడింది


## నటుడు యశ్ ప్రశంసలు



సినీ ప్రియులు ఎంతో ఎదురుచూస్తోన్న 'టాక్సిక్' మరికొన్నిరోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించిన ఈ సినిమా ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది . తాజాగా ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్‌ను ముంబయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా యశ్ మాట్లాడుతూ.. కియారపై మరోసారి ప్రశంసలు కురిపించారు. కియార నిబద్ధత ఉన్న నటి. ఆమె ఈ సినిమా షూటింగ్‌కు వచ్చినప్పుడు నేను కొంచెం ఆందోళన పడ్డాను. ఎందుకంటే ఈ పాత్ర చాలా కఠినంగా ఉంటుంది. వర్షంలో తడిసే ఓ సన్నివేశం సులభంగా అయిపోతుందని అనుకున్నాం. కానీ, దానికి చాలా సమయం పట్టింది. ఆమె చాలా కష్టపడింది. ఆమె ప్రెగ్నెంట్ అని తెలిసిన తర్వాత కూడా అంతే అంకిత భావంతో సెట్స్‌కు వచ్చింది. నాతో పాటు గీతూ మోహన్‌దాస్ కూడా చాలా టెన్షన్ పడింది. మేమిద్దరం సెట్‌లో కియారకు బౌన్సర్లు, బాడీగార్డ్‌లుగా మారి జాగ్రత్తగా చూసుకున్నాం. ఆమె పడ్డ కష్టానికి తగిన గుర్తింపు కచ్చితంగా వస్తుంది. ఈ సినిమా ఆమె కెరీర్‌లోనే ప్రత్యేకంగా నిలుస్తుందని అన్నారు. ఇక ఇటీవల బెంగళూరులో జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లోనూ కియారను యశ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచి తాను ఎన్నో ఎదుర్కోవాల్సి వచ్చిందన్న యశ్.. ఎవరి మాటలనూ పట్టించుకోకుండా మనం చేయాల్సింది చేస్తూ వెళ్లడమేనని అన్నారు. ఇక ఈ సినిమా రన్‌టైమ్ 3 గంటల 11 నిమిషాలంటూ ప్రచారం జరుగుతోంది. సినిమాలో అధికంగా రక్తపాతం, యాక్షన్ సన్నివేశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. వీటిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ స్థాయిలో విడుదల కానున్న ఈ సినిమాలో యశ్‌కు జోడీగా నయనతార, కియారా అద్వాణీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి, తారా సుతారియా నటించారు.

# 'లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డి'

## గా విక్టరీ వెంకటేశ్.. పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్‌తో అంచనాలు డబుల్!




విక్టరీ వెంకటేశ్, బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రాబోతున్న ఐదవ సినిమాపై నెలకొన్న అంచనాలను మరింత పెంచుతూ, చిత్రబృందం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అభిమానులకు కానుకగా రిలీజ్ చేసిన ఈ పోస్టర్‌లో వెంకటేశ్ పవర్ ఫుల్ ఆర్మీ ఆఫీసర్ లుక్‌లో కనిపించి ఆకట్టుకున్నారు. ఈ చిత్రాన్ని 2027 సంక్రాంతికి విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సినిమాలో వెంకటేశ్ 'లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డి' అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తున్నారు. కౌంటర్ టెర్రరిజం, బందీలను విడిపించడంలో నిపుణుడైన సైనికాధికారిగా ఆయన పాత్ర ఉండబోతోందని ఫస్ట్ లుక్ స్పష్టం చేస్తోంది. 1986లో 'కలియుగ పాండవులు' చిత్రంతో అరంగేట్రం చేసిన వెంకటేశ్, సినీ పరిశ్రమలో 40 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రత్యేక సందర్భంలో ఈ పోస్టర్‌ను విడుదల చేయడం విశేషం.ఇప్పటికే ఎఫ్2, ఎఫ్3, సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ గారు.. వంటి విజయవంతమైన చిత్రాలను అందించిన ఈ కాంబోలో ఇది ఐదో సినిమా కావడంతో ప్రేక్షకులు, ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో నందమూరి కల్యాణ్ రామ్ మరో హీరోగా నటిస్తుండటం అదనపు ఆకర్షణ. వీరి సరసన హీరోయిన్లుగా కీర్తి సురేశ్, కృతి శెట్టి నటిస్తున్నారు.షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సురేష్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాకు జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోందని, అనుకున్న సమయానికే చిత్రాన్ని పూర్తి చేయాలని చిత్రబృందం భావిస్తోంది. హిట్ కాంబినేషన్, భారీ తారాగణం, పండుగ సీజన్ విడుదల వంటి అంశాలతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి.

# శ్రీను వైట్ల దర్శకత్వంలో శర్వానంద్




టాలీవుడ్‌లో మరో ఆసక్తికరమైన క్రేజీ కాంబినేషన్ అధికారికంగా పట్టాలెక్కింది. వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరించే చార్మింగ్ హీరో శర్వానంద్, విలక్షణమైన కామెడీ టైమింగ్‌తో కూడిన ఎంటర్‌టైనర్లను తెరకెక్కించే ప్రముఖ దర్శకుడు శ్రీను వైట్ల దర్శకత్వంలో తొలిసారిగా కలిసి పనిచేస్తున్నారు. వీళ్లిద్దరి కలయికలో రాబోతున్న ఈ సరికొత్త ప్రాజెక్ట్‌పై టాలీవుడ్ వర్గాల్లో మరియు ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అనిల్ సుంకర నిర్మాణంలో ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఈ చిత్రం తెరకెక్కుతుండగా తాజాగా ఈ సినిమా టైటిల్‌తో పాటు పూజా కార్యక్రమాలు ఘనంగా జరుపుకున్నారు. ఇక ఈ సినిమాకు మేకర్స్ 'జార్జ్ క్రిష్' అనే క్రేజీ టైటిల్‌ను ఖరారు చేశారు. శ్రీను వైట్ల మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్, శర్వానంద్ ఎనర్జిటిక్ యాక్టింగ్ ఈ సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలవనున్నాయి. సినిమా ప్రారంభోత్సవ రోజే విడుదల తేదీని ప్రకటించి మేకర్స్ అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇక ఈ పూర్తి స్థాయి వినోదాత్మక చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. లాంచింగ్ రోజే రిలీజ్ డేట్ అనౌన్స్ చేయడంతో ఈ సినిమాపై ట్రేడ్ వర్గాల్లో కూడా మంచి బజ్ క్రియేట్ అయింది.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com